జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 18 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :154 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరంమాసం: జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:26 సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 8:34 చంద్రాస్తమయం: 9:48 తిథి: శుద్ధ చవితి రా. 12:02 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పునర్వసు సా. 4:37 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: వ్యాఘాతం రా. 10:59 వరకు, తదుపరి హర్షణం కరణం: వణిజ మ. 1:03 వరకు, తదుపరి భద్ర రా. 12:02 వరకు

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కృష్ణలంక పీఎస్ ఘటనపై
# ప్రభుత్వం సీరియస్



- సమగ్ర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కృష్ణలంక ఘటనపై సమగ్ర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉన్నతస్థాయి విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని డీజీపీకి ఆదేశం
- సీఐ నాగరాజును సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించిన సీఎం

**అమరావతి**

రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన రౌడీషీటర్ గాదె సాయికృష్ణ అదృశ్యం కేసును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఎన్టీఆర్ జిల్లా కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో సాయికృష్ణ ఘటనపై సమగ్ర విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనిపై సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు సీఎం నిర్ణయం తీసుకున్నారు. తప్పు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గాదె సాయికృష్ణ ను లాకప్ లోనే కొట్టి చంపారని వస్తున్న ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని డీజీపీని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే సీఐ నాగరాజును - మిగతా3లో



## ఈ వ్యవస్థతో పిల్లల కలలు నాశనం

- పరీక్ష ఖర్చు విద్యా శాఖ బడ్జెట్‌తో సమానం
- భారత విద్యా విధానం పిల్లలపై ఒత్తిడిని పెంచి, వారిని మానసికంగా అణచివేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణ



## జ్ఞానేశ్వరి అదృశ్యంపై
# అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం

అదృశ్యమైన బాలిక కుటుంబసభ్యులను పరామర్శించిన హోంమంత్రి అనిత

జ్ఞానేశ్వరి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన హోంమంత్రి

బాలిక అదృశ్యం దర్యాప్తు పురోగతిపై ఎస్పీతో మాట్లాడిన హోంమంత్రి

**అమరావతి**

కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ ఆగ్రహారంలో అదృశ్యమైన బాలిక జ్ఞానేశ్వరి కుటుంబ సభ్యులను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఎంపీ సానా సతీశ్?తో కలిసి చిన్నారి తల్లిదండ్రులు భవానీ, గణేశ్?ను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాలిక కేసు పురోగతిపై అనిత సమీక్ష నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ హోంమంత్రికి వివరించారు. - మిగతా3లో



## ప్రతిపక్ష నేతలను ఎన్‌డీఏలోకి లాగేందుకు ప్రయత్నాలు

- అమిత్ షాపై కాంగ్రెస్ విమర్శలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించిన జైరాం రమేశ్
- ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణ
- భారీ ప్రలోభాలతో ఎంపీలు, ఎమ్మెల్యేలను బీజేపీలోకి ఆకర్షిస్తున్నారన్న కాంగ్రెస్ నేత



## భారత్‌పై దాడి జరిగితే అండగా ఉంటాం, కానీ

భారత్‌పై దాడి జరిగితే అమెరికా అండగా ఉంటుందని ట్రంప్ హామీ

మోదీ ఉన్నంత వరకు మద్దతు ఉంటుందని స్పష్టీకరణ

ఒకవేళ కొత్త నాయకుడు వస్తే చెప్పలేనని వ్యాఖ్య

జీ7 సదస్సు వేదికగా ప్రధాని మోదీ, ట్రంప్ ద్వైపాక్షిక భేటీ



# కుటుంబానికి జీవనోపాధి

- హనుమకొండలో అభిమానిని పరామర్శించిన పవన్ కల్యాణ్
- చల్లగా ఉండాలంటూ ప్రేమతో డైరీలో నోట్
- ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్
- బాలుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- అనంతరం భద్రకాళి అమ్మవారి ఆలయంలో బాబు పేరిట ప్రత్యేక పూజలు

## రుషికొండ ప్యాలెస్‌ను రిసార్ట్‌గా కొనసాగించడం
# ఉత్తమమైన మార్గం

- రిసార్ట్‌గా మార్చేందుకు ఇప్పటికే కొందరు ప్రైవేట్ వ్యక్తులు ముందుకొచ్చారు
- మా సిఫారసులపై తుది నిర్ణయం సీఎం, కేబినెట్ తీసుకుంటాయి
- రుషికొండ ప్యాలెస్‌పై రెండు, మూడు రోజుల్లోనే ప్రభుత్వానికి నివేదిక :మంత్రివర్గ ఉపసంఘం
- ఒక బ్లాక్‌ను కల్చరల్ బ్లాక్‌గా మార్చి ప్రజల సందర్శనకు ఉంచుతాం.



**హైదరాబాద్**

రుషికొండ ప్యాలెస్‌ను రిసార్ట్‌గా కొనసాగించడం ఉత్తమమైన మార్గమని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్ తెలిపారు. దీన్ని రిసార్ట్‌గా మార్చేందుకు ఇప్పటికే కొందరు ముందుకు వచ్చారని, కొండ కింద కొంత భూమిని కూడా ఇస్తే కలిపి అభివృద్ధి చేస్తామని చెప్పినట్లు వివరించారు. నేడు (బుధవారం) రిషికొండ భవనాలను మంత్రివర్గ ఉపసంఘం (పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి) పరిశీలించింది. అనంతరం మంత్రులు మాట్లాడుతూ, "అనేక నిబంధనలు ఉల్లంఘించి రుషికొండ - మిగతా3లో



## భారత్ ఆల్ టైమ్ రికార్డ్

- రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రూ. 1.78 లక్షల కోట్లు
- రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన
- భారత రక్షణ రంగంలో మరో చారిత్రాత్మక విజయం
- 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఆల్ టైమ్ హైకి రక్షణ రంగ ఉత్పత్తుల విలువ- ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదు

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..

- ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో వర్షాభావం
- ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 12 రాష్ట్రాలపై ఎల్ నినో ప్రభావం
- ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన కేంద్ర వ్యవసాయ మంత్రి
- ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన



## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

- సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- సైబర్ నేరగాళ్లను సమాజానికి పరాన్నజీవులతో పోల్చిన సుప్రీంకోర్టు
- ఆన్‌లైన్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరణ
- అమాయక ప్రజల సొమ్మును కాజేస్తున్నారని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్య
- ఎఫ్ఐఆర్‌ల విలీనానికి హైకోర్టులను ఆశ్రయించాలని నిందితుడికి సూచన
- ఇలాంటి నేరస్థులను జైల్లో ఉంచడమే సమాజానికి శ్రేయస్కరం అని వ్యాఖ్య



# ఈ వ్యవస్థతో పిల్లల కలలు నాశనం



భారత విద్యా విధానం పిల్లలపై ఒత్తిడిని పెంచి, వారిని మానసికంగా అణచివేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ఈ వ్యవస్థ విద్యార్థులను ప్రధానంగా ఇంజనీరింగ్, వైద్యం, సివిల్ సర్వీసెస్ వంటి కొన్ని వృత్తి మార్గాల వైపు మాత్రమే మళ్లిస్తోందన్నారు. ఇతర రంగాల పట్ల ఆసక్తిని నిరుత్సాహపరుస్తోందని, పిల్లల కలలను నాశనం చేస్తుందని అన్నారు. కోచింగ్ కేంద్రాలకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్?లోని కోటాలో నిర్వహించిన 'ఛాత్రోన్ కి గూంజ్' (విద్యార్థుల గళం) మహా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన పేపర్ లీక్‌లు, నిరుద్యోగం వంటి వివిధ అంశాలపై విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు.

"ఇది రాజకీయ సమావేశం కాదు. ఇది మీ గురించి, ఉజ్వల భవిష్యత్తు కోసం పోరాడుతున్న యువత కోసం జరుగుతున్న సమావేశం. మన దేశంలో పిల్లలను కేవలం ఐదు పనులు మాత్రమే ఎందుకు చేయమని అడుగుతున్నారు? దానికి సమాధానం 'డబ్బు'. ఎందుకంటే ఈ వ్యవస్థ ఆ ఐదు మార్గాల ద్వారానే డబ్బు సంపాదిస్తోంది. భారత విద్యా వ్యవస్థ ఒక దోపిడీ యంత్రం. యువత పెద్ద కలలు కనేలా ప్రోత్సహించే వ్యవస్థ మాకు కావాలి. దేశంలోని యువత తీవ్రమైన వేదన, ఒత్తిడి, అసంతృప్తికి గురవుతున్నారు. ఇది దేశానికి మంచిది కాదు." ఈ క్రమంలోనే చీజుజు, జీజుజు, ఖ్రూజ సివిల్ సర్వీసెస్ పరీక్ష, ూూజ, ==దీ వంటి పరీక్షలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తామన్న గ్యారెంటీ లేకపోయినా, లక్షలాది మంది విద్యార్థులు పాఠశాల విద్య, కోచింగ్ సంస్థలు, యూనిఫాంలు హాస్టల్ వసతుల కోసం భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. చాలా తక్కువ సంఖ్యలో ఉండే పోస్టుల కోసం లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. కేవలం చీజుజు పరీక్షకే దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరవుతుండగా, లక్ష కంటే తక్కువ మంది మాత్రమే ఎంపికవుతున్నారని, ఇది చాలా కఠినమైన పోటీ అని అన్నారు. ఇటువంటి విధానాలు విద్యా వ్యవస్థను అత్యంత కఠినంగా, చాలా మందికి అవకాశాలు దక్కకుండా చేసేలా మారుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

విద్యా రంగ ఆర్థిక వ్యవస్థ ప్రతి ఏటా కుటుంబాల నుంచి భారీ మొత్తంలో డబ్బును వసూలు చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం ఒక పరీక్ష కోసమే విద్యార్థులు, వారి కుటుంబాలు కలిసి ప్రభుత్వ మొత్తం విద్యా బడ్జెట్‌కు సమానమైన మొత్తాన్ని ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చీజుజు పరీక్షకు 22 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారు మొత్తం రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇది విద్యా శాఖ బడ్జెట్ కేటాయింపులకు సమానమన్నారు.

"అనే ఐదు ప్రధాన పరీక్షలను విద్యార్థులు తమ కలలుగా భావిస్తారు. ఈ ఐదు పరీక్షల కోసం కుటుంబాలు కలిసి దాదాపు రూ. 3.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఈ మొత్తం విద్య, ఆరోగ్యం, కార్మిక, విజ్ఞాన శాస్త్రం, మహిళా-శిశు అభివృద్ధి వంటి మంత్రిత్వ శాఖలపై ప్రభుత్వం చేసే వ్యయంతో సమానం. ఇంత భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ, చాలా తక్కువ శాతం మంది విద్యార్థులు మాత్రమే స్థిరమైన ఉద్యోగాలను పొందుతున్నారు. మిగిలిన వారు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. ప్రతి వెయ్యి మంది విద్యార్థుల్లో కొద్దిమందికి మాత్రమే జీతంతో కూడిన ఉద్యోగాలు లభిస్తున్నాయి. మిగిలిన వారు ఇబ్బందులు పడుతున్నారు."

ప్రతి 100 మంది ఇంజనీర్లలో దాదాపు 80 మంది నిరుద్యోగులుగా ఉన్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. యువత తమ జేబుల నుంచి లక్షలు, కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా, అత్యల్ప వ్యయంతోనే తమ కలలను సాకారం చేసుకునేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదుగురు విద్యార్థులతో రాహుల్? గాంధీ ముచ్చటించారు. చీజుజు, జీజుజు, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి కలలు, పరీక్షల సన్నద్ధత, వాటి కోసం వెచ్చించిన ఖర్చు, ఎంపిక అవకాశాల గురించి మాట్లాడారు.

# ప్రతిపక్ష నేతలను ఎన్‌డీఏలోకి లాగేందుకు ప్రయత్నాలు





కేంద్ర హోంమంత్రి అమిత్?షాపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమికి ప్రతీకారంగా ప్రతిపక్షాలపై దాడిచేయటంతోపాటు ప్రజాస్వామ్యాన్ని ఆయన ధ్వంసం చేస్తున్నారని ఆరోపించింది. రెండేళ్ల క్రితం బీజేపీ-వ్యతిరేక అజెండాతో ఎన్నికైన వారిని ప్రలోభాలకు గురిచేసి ఎన్?డీఏ వైపు ఆకర్షిస్తున్నారని విమర్శించింది. పార్టీ ఫిరాయించేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలు దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు.

**'మ్యూచువల్ ఫండ్స్ తరహా రాజకీయ వ్యూహం'**

ప్రతిపక్ష నేతలను ఆకర్షించేందుకు అనుసరిస్తున్న వ్యూహాన్ని జైరాం రమేశ్ "మ్యూచువల్ ఫండ్స్"తో పోల్చారు. ఎవరిని పార్టీలోకి తీసుకురావాలనుకుంటే వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం సాగుతున్న చర్య అని విమర్శించారు. అమిత్ షా రాజకీయ వ్యూహాలకు హద్దులు లేవని, అయితే చివరికి ఆయన లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఊహాగానాలు, ఉద్ధవ్ వర్గం మరోసారి చీలనుందని వార్తలు వస్తోన్న నేపథ్యంలో జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**మహా రాజకీయాల్లో ఉత్కంఠ**

మహారాష్ట్రకు చెందిన ఎంపీలను కొనుగోలు చేసేందుకు రూ.15 కోట్ల అడ్వాన్స్ చెల్లిస్తున్నారనే సమాచారం తనకు అందిందని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ వ్యవహారం షాకింగ్‌గా, అసహ్యకరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో శివసేన (యూబీటీ)కు చెందిన కొందరు లోక్‌సభ సభ్యులు అధికార శివసేనలో చేరే అవకాశాలపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అధికార శివసేన నేత ప్రతాప్ సర్నాయక్ కూడా అసంతృప్త నేతలకు స్వాగతం పలుకుతామని సంకేతాలు ఇవ్వడంతో ఈ ప్రచారం మరింత బలపడింది.

**ఎంపీలకు విప్?**

ఇదిలా ఉండగా శివసేన (యూబీటీ) వర్గానికి చెందిన కొందరు లోక్‌సభ ఎంపీలు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు పార్టీ ఫిరాయింపు ప్రచారం మధ్యే శివసేన (యూబీటీ) వర్గం తమ ఎంపీలకు విప్ జారీచేసింది. ఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరుకావాలని సూచించింది. కొందరు ఎంపీలు ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేయనున్నారనే ప్రచారం మధ్య ఉద్ధవ్ వర్గం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశానికి హాజరుకాని ఎంపీలపై అనర్హత వేటువేసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన 9మంది లోక్‌సభ ఎంపీల్లో ఆరేడు మంది ఎంపీలు పార్టీ మారనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. 2022లో ఏక్‌నాథ్ శిందే నాయకత్వంలోని 39మంది ఎమ్మెల్యేలు, కొందరు ఎంపీలు తిరుగుబాటు చేశారు.

దీంతో ప్రస్తుతం శివసేన (యూబీటీ) ఎంపీలు నిజంగానే శిందే వర్గంలో చేరతారా? లేక ఇది కేవలం రాజకీయంగా ఒత్తిడి సృష్టించే ప్రయత్నమేనా? అన్నది ఢిల్లీలో జరగనున్న సమావేశాల తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవైపు ఎంపీల ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడం, కీలక నేతలు ఢిల్లీలో మకాం వేయడం, వరుస భేటీలు మహారాష్ట్ర రాజకీయాల్లో మరో పెద్ద ట్విస్ట్‌కు సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఎంపీలు నిజంగానే పార్టీ మారితే ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి మరో పెద్ద ఎదురుదెబ్బ తగలనుంది.

**తృణమూల్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు**

మరోవైపు టీఎంసీలో కూడా రాజకీయ సంక్షోభం నెలకొంది. తిరుగుబాటు చేసిన 20 మంది ఎంపీలు ఇటీవల లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి, తాము నేషనల్ సిటిజన్స్? పార్టీ ఆఫ్? ఇండియాలో విలీనమవుతున్నట్లు ప్రకటించారు. తిరుగుబాటు వర్గానికి చెందిన ఎంపీ అరూప్ చక్రవర్తి మాట్లాడుతూ, పార్టీని సరిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పార్టీ ఎన్నికల గుర్తుపై కూడా తమ హక్కును చాటుకుంటామని పేర్కొన్నారు. అయితే మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ఈ చర్యను పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి విరుద్ధమని అభివర్ణించింది.

# భారత్ ఆల్ టైమ్ రికార్డ్



భారత రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆత్మ నిర్భర్ భారత్ పిలుపుతో దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఉత్పత్తుల విలువ ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లకు చేరుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. అంటే ఆల్ టైమ్ రికార్డుగా చెప్పొచ్చు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15.6 శాతం ఎక్కువ. 2020-21 ఆర్థిక సంవత్సరంతో చూస్తే అంటే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో 110 శాతం వృద్ధి నమోదు చేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం దేశీయంగా తయారీ ఒకప్పటితో పోలిస్తే విపరీతంగా పెరగడం, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం మరింత విస్తరించడం, రక్షణ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఈ భారీ వృద్ధికి దోహదపడింది. ఇవే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. భారత రక్షణ రంగం సాధించిన ఘనతపై మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఉత్పత్తి ప్రతి ఏటా సరికొత్త శిఖరాల్ని అధిరోహిస్తుందని వ్యాఖ్యానించారు. '2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ ఉత్పత్తి రూ. 1.78 లక్షల కోట్లకు చేరడం దేశ రక్షణ రంగ బలానికి నిదర్శనం.' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిరంతర విధానపరమైన మద్దతు, కొత్త ఆవిష్కరణలతో రానున్న రోజుల్లో రక్షణ రంగం మరింత వేగంగా దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈసారి రక్షణ ఉత్పత్తిలో ప్రైవేట్ కంపెనీల పాత్ర మరింత పెరిగింది. మొత్తం రక్షణ రంగం ఉత్పత్తుల్లో 76 శాతం ప్రభుత్వ రంగ సంస్థల వాటానే. 24 శాతం వాటా ప్రైవేట్ రంగ కంపెనీలది. ఇక ఇందులో ప్రైవేట్ రంగ ఉత్పత్తి విలువ సుమారు రూ. 42 వేల కోట్లుగా ఉంది. గతేడాది 22 శాతంగా ఉన్న ఈ వాటా ఈసారి 24 శాతానికి చేరింది. దీంతో భారత రక్షణ రంగంలో ప్రైవేట్ కంపెనీల ప్రాధాన్యం పెరుగుతున్నట్లు సూచిస్తోంది.

**రికార్డు స్థాయికి రక్షణ ఎగుమతులు**

భారత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తితో పాటు ఎగుమతుల్లోనూ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రూ. 38,424 కోట్లకు చేరి జీవన కాల గరిష్ఠాల్ని నమోదు చేశాయి. భారతదేశంలో తయారైన ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతికతపై విదేశాల నమ్మకం పెరుగుతుందనేందుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

గత కొన్నేళ్లలో చూస్తే 2013-14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 43,746 కోట్లుగా ఉండగా అక్కడి నుంచి ప్రస్తుతం 4 రెట్లు పెరిగింది. 2020-21 లో రూ. 84,643 కోట్లుగా ఉండగా.. అక్కడితో డబుల్ అయింది. 2024-25 లో రూ. 1.54 లక్షల కోట్లు, 2025-26 లో రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది రక్షణ రంగం ఎదుగుదలను సూచిస్తోంది. భారత రక్షణ ఉత్పత్తి పెరగడం వల్ల విదేశీ ఆయుధాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. దేశీయ భద్రత మరింత బలోపేతం అవుతుంది. దేశీయంగా పరిశ్రమలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఎగుమతులు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. అత్యాధునిక సైనిక సాంకేతికత మన దేశంలోనే అభివృద్ధి చెందుతుంది.

## భారత్‌పై దాడి జరిగితే అండగా ఉంటాం, కానీ



భారత్‌పై దాడి జరిగితే అమెరికా సైనిక సహకారం అందిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హామీ ఇచ్చారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అధికారికంగా ఎలాంటి రక్షణ ఒప్పందం లేనప్పటికీ, ట్రంప్ బహిరంగంగా ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బుధవారం ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఇరు దేశాల రక్షణ సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. "మా మధ్య అధికారిక ఒప్పందాలేవీ లేవు. అయినప్పటికీ, భారత్‌పై దాడి జరిగితే మేము అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశారు. అనంతరం ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ, "ఆయనపై ఎవరైనా దాడి చేస్తే మేము అండగా ఉంటాం. ఒకవేళ కొత్త నాయకుడు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలియదు కానీ, మోదీ నాయకత్వంలో భారత్‌కు మా పూర్తి సహకారం ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. ఉభయ దేశాల మధ్య సంబంధాలు అసాధారణ స్థాయిలో బలపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ఒప్పందం కుదరవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపిస్తూ "చర్చల విషయంలో ఆయన చాలా నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. అత్యంత కఠినంగా వ్యవహరించే నాయకుల్లో ఆయన ఒకరు" అని కొనియాడారు. ఈ భేటీ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, గత ఏడాది వాషింగ్టన్‌లో జరిగిన సమావేశం తర్వాత ఇరు దేశాల సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని అన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం వైట్‌హౌస్‌లో భారత్‌కు అత్యంత సన్నిహిత మిత్రుడు ఉంటాడని ఈ సందర్భంగా ట్రంప్ భరోసా ఇచ్చారు.

## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల సంపదను దోచుకునే 'పరాన్నజీవులు' అని, వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీంకోర్టు బుధవారం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక సైబర్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తనపై వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను కలిపి విచారించాలని కోరుతూ నిందితుడు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ అంశంపై సంబంధిత హైకోర్టులను ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. "మీలాంటి వారు పరాన్నజీవులు. అమాయక మదుపరుల నుంచి సొమ్ము వసూలు చేసి వారిని వంచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల విషయంలో మేము అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది" అని విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ తరహా నేరగాళ్లు తమిళనాడు నుంచి జమ్మూకశ్మీర్ వరకు దేశవ్యాప్తంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధర్మాసనం ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి నేరస్థులను జైల్లోనే ఉంచడం సామాజిక ప్రయోజనాలకు శ్రేయస్కరమని ధర్మాసనం పేర్కొంది. దేశంలో "డిజిటల్ అరెస్ట్" వంటి స్కామ్‌లతో సహా ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మోసాల ధాటికి వృద్ధులు, సామాన్యులు కోట్ల రూపాయలు మేర నష్టపోతున్నారని, అటువంటి వారిని కట్టడి చేసేందుకు కఠినమైన న్యాయపరమైన వైఖరి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..

రైతులకు, వ్యవసాయ రంగానికి ఆందోళన కలిగించే ఒక కీలక అప్‌డేట్ వాతావరణ శాఖ నుండి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని దాదాపు 12 రాష్ట్రాలపై 'ఎల్ నినో' తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. ఖరీఫ్ 2026 సన్నద్ధతపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కీలక వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలపై ప్రభావం ఉంటుందని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా అధికారులు, రాష్ట్రాల వ్యవసాయ విభాగాలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థలతో తక్షణమే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. కరువు లాంటి పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రీన్ గోల్ఫ్ కోర్స్‌కు టూరిస్టుల ఫిదా! బ్రిటిష్ కాలంలోనే నిర్మాణం

చుట్టూ ఆకాశాన్ని తాకే హిమాలయ పర్వతాలు, మధ్యలో పచ్చని మైదానంలో ప్రకృతి సోయగాల మధ్య గోల్ఫ్ ఆట. ఇది వింటుంటేనే ఎంతో ఆహ్లాదంగా ఉంది కదూ. అలాంటి ప్రదేశం నిజంగా ఉందా? అనే సందేహం కూడా మొదలవుతుంది. కానీ అది నిజంగానే ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రీన్ గోల్ఫ్ కోర్సుల్లో ఒకటిగా పేరొందిన గుల్మార్గ్ గోల్ఫ్ కోర్స్ ప్రస్తుతం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ గోల్ఫ్ కోర్స్ వేసవిలో పచ్చదనంతో కళకళలాడుతుండగా, శీతాకాలంలో దట్టమైన మంచు దుప్పటి కప్పుకుని మరో అందాన్ని సంతరించుకుంటుంది. అరుదైన పూలతో ఉండే ఈ ప్రకృతి రమణీయ ప్రదేశాన్ని చూసేందుకు దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలివస్తున్నారు. కశ్మీర్?లోని గుల్మార్గ్‌లో సముద్ర మట్టానికి సుమారు 2,650 మీటర్ల (8,694 అడుగులు) ఎత్తులో ఉన్న ఈ గోల్ఫ్ కోర్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పచ్చని మైదానాలు, చుట్టూ మంచు పర్వతాల నడుమ విస్తరించిన ఈ కోర్స్, గోల్ఫ్ క్రీడాకారులను మాత్రమే కాకుండా సాధారణ పర్యటకులను కూడా విశేషంగా ఆకర్షిస్తోంది. 18 హోల్స్‌తో రూపొందించిన ఈ గోల్ఫ్ కోర్స్ భారతదేశంలోనే అత్యంత పొడవైన గోల్ఫ్ కోర్స్‌గా పేరుగాంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఈ గోల్ఫ్ కోర్స్ సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. వేసవి, వర్షాకాలాల్లో పచ్చదనంతో మెరిసిపోతూ గోల్ఫ్ ప్రేమికులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వివిధ రకాల అడవి పూలు వికసించి ఈ ప్రాంత సౌందర్యాన్ని మరింత రెట్టింపు చేస్తాయి. శీతాకాలంలో భారీగా మంచు కురవడంతో గోల్ఫ్ కోర్స్ పూర్తిగా మంచుతో కప్పుకుపోతుంది. ఆ సమయంలో ఈ ప్రాంతాన్ని స్కీయింగ్, ఇతర శీతాకాల క్రీడల కోసం వినియోగిస్తారు. దీంతో ఏడాది పొడవునా గుల్మార్గ్ పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గుల్మార్గ్ గోల్ఫ్ కోర్స్‌కు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. బ్రిటిష్ పాలన కాలంలో 1911లో దీనిని నిర్మించారు. అనంతరం 1922లో ఇక్కడ తొలి గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. అప్పటి నుంచి ఇది అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు గుల్మార్గ్‌కు చేరుకుంటున్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదించడంతో పాటు గోల్ఫ్ ఆడుతూ తమ సెలవులను ఆనందంగా గడుపుతున్నారు.

# కుటుంబానికి జీవనోపాధి

హనుమకొండలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటించారు. హనుమకొండ హనుమాన్‌నగర్‌లోని జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ (17) అనే అభిమాని ఇంటికెళ్లి పవన్ పరామర్శించారు. కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమైన నిరంజన్‌ను ఆప్యాయంగా పలకరించారు. తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్–మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ క్రమంలో వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? నిరంజన్?ను కాపాడుకోవడానికి ఏం ఏం అవకాశాలు ఉన్నాయన్న విషయంపై ఆరా తీశారు. భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఎల్లప్పుడు ఉంటాయని కుటుంబ సభ్యుల్లో మనో ధైర్యం నింపారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడికి రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు.

**వెంకటేశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు**

తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు పవన్‌కల్యాణ్ కప్పారు. దేవుడి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్‌కల్యాణ్‌ను అనుకరిస్తూ వేసిన డ్యాన్సు వీడియోలను చూశారు. భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిరంజన్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేయిస్తానని తెలిపారు. అలాగే భద్రకాళి అమ్మవారి ప్రతిమతో పూజలు జరిపి కుటుంబ సభ్యులకు అందజేస్తానని తెలిపారు.

**బాలుడికి ప్రేమతో పవన్ లేఖ**

బాలుడిని పరామర్శించిన పవన్? అతనికి చిరకాలం గుర్తుండిపోయేలా ఓ నోట్ రాశారు. "ప్రియమైన నిరంజన్‌కు ప్రేమతో.. దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నా" అని డైరీలో పవన్ కల్యాణ్ రాసి ఇచ్చారు. తల్లిదండ్రుల జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ తండ్రి గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్‌లో పని చేసేవారని చెప్పారు. అలా వారి జీవనోపాధి మరింత మెరుగుపర్చేందుకు క్యాంటిన్? పెట్టించాలని తెలంగాణ జనసేన నాయకులకి పవన్ తెలియజేస్తానన్నారు. అలాగే బాలుడిని పరామర్శిస్తున్న క్రమంలో అతను పవన్‌కల్యాణ్‌కు కుక్కపిల్ల బొమ్మను చూపి పెంచుకోవాలనిపిస్తుందని తెలిపారు. దీంతో కుక్కపిల్లను కొని పంపుతానని హామీ



ఇచ్చారు. దానిని పెంచుకోవడానికి స్వయంగా ఆ ఇంటి యజమానితో మాట్లాడి అనుమతి ఇప్పించారు.

కాగా బాలుడి పరామర్శ అనంతరం భద్రకాళి అమ్మవారిని పవన్?కల్యాణ్? దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు పవన్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని పవన్? కల్యాణ్ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండలో పవన్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. పవన్‌కల్యాణ్ బాబుని పరామర్శిచడంపై రాంగోపాల్,మానస సంతోషం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. "బాబుకి కిడ్నీ సమస్య ఉంది. ఎడమవైపు కిడ్నీ ఒకటి చిన్నగా ఉంది, కుడివైపుది పెద్దగా ఉంది. పవన్‌కల్యాణ్ మ్యూజిక్ వచ్చిందంటే బాబుకు కాళ్లు, చేతులు ఆగకపోయేది. మంచిగా డ్యాన్స్ చేసేవాడు. నాలుగు నెలల నుంచి ఏం అయ్యిందో గాని మొత్తం బెడ్‌కే అంకితం అయిపోయాడు. బాబుకు పవన్‌కల్యాణ్ అంటే చాలా ఇష్టం. ఇక్కడ బాబుని చోటా గబ్బర్‌సింగ్ అని చాలా మంది పిలిచేవారు"

**తెలంగాణ సీఎంకు పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు**

"ఈ రోజు నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకొంటాను" పవన్?కల్యాణ్? ఎక్స్? వేదికగా రాసుకొచ్చారు.

# వేమిరెడ్డికి కీలకం పదవి...

**నెల్లూరు :** నెల్లూరు అంటేనే మొదటి నుంచి కాంగ్రెస్ కి తరువాత కాలంలో వైసీపీకి అచ్చి వచ్చిన జిల్లాగా పేరుంది. రెడ్లు పెద్ద ఎత్తున రాజకీయ ప్రాబల్యం కలిగిన జిల్లాగా నెల్లూరుని చెబుతారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మొత్తం పది ఎమ్మెల్యే సీట్లు ఉంటే 2019లో పదికి పది స్వీప్ చేసి వైసీపీ శభాష్ అనిపించుకుంది. అయితే గిర్రున అయిదేళ్ల కాలం తిరిగేసరికి టీడీపీ కూటమి అదే ఫీట్ ని రివర్స్ లో చేసి వైసీపీకి భారీ షాక్ ఇచ్చేసింది. ఫలితంగా వైసీపీకి ఒక్కరంటే ఒక్కరు ఎమ్మెల్యే లేకుండా పోయారు. బలమైన నేతలు అంతా ఇపుడు టీడీపీలోనే ఉన్నారు. ఈ పరిణామాలతో వైసీపీ మొదటి నుంచి కూడదీసుకునే పనిలో ఉంది. కూటమి తన జోరుని ఎక్కడా తగ్గించడం లేదు, ప్రత్యేకించి టీడీపీ అయితే 2024లో దక్కిన విజయాన్ని ఆ రాజకీయ పట్టుని శాశ్వతం చేసుకోవాలని చూస్తోంది. దాని కోసం భారీ ఎత్తున వ్యూహ రచన కూడా చేస్తోంది.నెల్లూరు జిల్లాలో అంగ బలం అర్థ బలం దండీగా ఉన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి టీడీపీ భారీ గిఫ్ట్ ఇవ్వబోతోంది అని ప్రచారం సాగుతోంది. ఆయన 2018 నుంచి 2024 దాకా రాజ్యసభ మెంబర్ గా వైసీపీలో పనిచేశారు. వైసీపీని నెల్లూరు జిల్లాలో అన్ని విధాలుగా నిలబెట్టడంలో ఆయన కీలకమైన పాత్ర పోషించారు. ఆయనకు 2024 ఎన్నికల్లో ఎంపీ ఎమ్మెల్యే సీటు ఇవ్వడానికి వైసీపీ సుముఖత వ్యక్తం చేయకపోవడంతో టీడీపీ వైపు వచ్చారని ప్రచారం సాగింది. టీడీపీ ఆయనను సాదరంగా ఆహ్వానించి అక్కున చేర్చుకుని ఆయనకూ ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డికి కూడా టికెట్లు ఇచ్చింది. దాంతో మొత్తం నెల్లూరు జిల్లా టీడీపీ కూటమికి చిక్కింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి కేంద్ర మంత్రివర్గంలో పదవి దక్కుతుందని ప్రచారం ఊపందుకుంది. ఆయనకు సామాజిక పరంగానే కాదు రాజకీయంగా ప్రాంతీయ సమీకరణల దృష్ట్యా ఈ పదవిని ఇవ్వడం సముచితం అని పార్టీ పెద్దలు భావిస్తున్నారు అని అంటున్నారు. గ్రేటర్ రాయలసీమలో భాగంగా ఉన్న నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డికి కేంద్ర మంత్రి పదవి ఇస్తే కనుక ఆ ప్రభావం కచ్చితంగా రాయలసీమ మీద కూడా పడుతుందని వచ్చే ఎన్నికల్లో వైసీపీ హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో సైతం కూటమి అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు ఇది ఉపకరిస్తుందని కూడా టీడీపీ పెద్దలు వ్యూహరచన చేస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీని వీడిన వారిని వెనక్కి రప్పించే ప్రయత్నంలో వైసీపీ అధినాయకత్వం ఉంది అని ప్రచారం సాగుతోంది. ఇక వేమిరెడ్డి మీద కూడా వైసీపీ ఫోకస్ పెట్టింది అని కూడా చెప్పుకున్నారు. ఆయన విలువ ఏమిటి అన్నది వైసీపీకి 2024 ఎన్నికల ఫలితాల తరువాత తెలిసింది అని అంటున్నారు. అయితే టీడీపీలో వేమిరెడ్డికి గౌరవం దక్కుతోంది, అంతే కాదు ఆయన అనుకున్నది చేసే పరిస్థితి కూడా ఉందని అంటున్నారు. ఇపుడు ఆయనకు కేంద్ర మంత్రి పదవి కూడా



దక్కితే కనుక వైసీపీకి రాజకీయంగా మరింత దెబ్బ పడే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. అంగబలం అర్థ బలంతో పాటు కేంద్ర మంత్రిగా బలం కూడా తోడు అయితే నెల్లూరు జిల్లాలో ఫ్యాన్ రెక్కలు జోరందుకోకుండా బ్రేకులు పడతాయని అంటున్నారు. మరి ఈ ప్రచారంలో నిజమెంత అన్నది వేచి చూడాల్సి ఉంది.

**నల్లపురెడ్డి దారెటు...**

నెల్లూరు జిల్లాలో రాజకీయాలు హీటెక్కాయి. ఎన్నికలకు మూడేళ్లకు ముందే టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. ప్రధానంగా జిల్లాలోని కోవూరు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. వేమిరెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రసన్నకుమార్ రెడ్డి వద్ద ప్లాన్ ఏంటి? కోవూరు నియోజకవర్గంలో ప్రశాంతి రెడ్డిని ఎదుర్కొనేందుకు నల్లపురెడ్డి వద్ద ఉన్న వ్యూహాలేంటి? అన్న దానిపై చర్చ జరుగుతుంది. ఎందుకంటే బలమైన నేతను ఎదుర్కొనాలంటే అంత ఆషామాషీ కాదు. జనంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తేనే తప్ప విజయం సాధ్యం కాదు. కానీ ప్రశాంతి రెడ్డి ఆ ఛాన్స్ ను నల్లపురెడ్డికి ఎంతమేరకు ఇస్తారన్నది ప్రశ్న.కోవూరు నియోజకవర్గ రాజకీయాల్లో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిల మధ్య తీవ్రమైన రాజకీయ మరియు విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. రాజకీయ ఆధిపత్యం చుట్టూ తిరుగుతుంది. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మధ్య వార్ ఇంకా కొనసాగుతూనే ఉంది. వ్యక్తిగత విమర్శలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ప్రసన్న కుమార్ రెడ్డి గతంలో ప్రశాంతి రెడ్డిపై చేసిన అనుచిత, వ్యక్తిగత వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వీటిపై ప్రశాంతి రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళా ఎమ్మెల్యే అయిన ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో, మహిళల ఫిర్యాదు మేరకు ప్రసన్న కుమార్ రెడ్డిపై కోవూరు పోలీసులు కేసు నమోదు చేశారు.ఇటీవల వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించింది. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపైనా, కూటమి ప్రభుత్వంపైన తీవ్ర విమర్శలు చేశారు. దీనికి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు. మెరుపుతీగలా కోవూరుకు వచ్చి వెళ్లే నేత గురించి పట్టించుకోవాల్సిన పనిలేదని ప్రశాంతి రెడ్డి నల్లపురెడ్డి పై విరుచుకుపడ్డారు. కోవూరు నియోజకవర్గం ప్రజలు తెలివైన వారని, వచ్చే ఎన్నికల్లోనూ ప్రసన్న గెలవలేంటూ సవాల్ విసిరారు. అంతేకాదు కోవూరు నియోజకవర్గంలో వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా తొలగించడం వివాదం గా మారింది. మొత్తం మీద ఎన్నికలకు మూడేళ్ల ముందే కోవూరు రాజకీయాలతో సలసల మండుతోంది.

## పీక్స్ కు చేరిన బ్రదర్స్ వార్

**విజయవాడ :** బెజవాడ పొలిటికల్ స్క్రీన్ మీద సరికొత్త 'బ్రదర్స్ వార్' పీక్స్ కి చేరింది. నిన్నటివరకు పార్టీల మార్పు, టికెట్ల రాజకీయం చుట్టూ తిరిగిన కేశినేని సోదరుల వివాదం.. ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. ఒకరి జాతకాలను ఒకరు రోడ్డుపైకి లాగుతూ, ఏకంగా వందల కోట్ల బ్యాంక్ స్కామ్స్, ఈడీ ఫిర్యాదుల వరకు వెళ్లడంతో ఏపీ పాలిటిక్స్ ఒక్కసారిగా వేడెక్కాయి. 2024 ఎన్నికల ముగిసినా వీరి మధ్య మంటలు చల్లారకపోగా.. మరింత ముదరడం గమనార్హం. ఈ పొలిటికల్ ఫైట్‌లో విజయవాడ సిట్టింగ్ ఎంపీ కేశినేని చిన్ని వేసిన సరికొత్త స్కెచ్ ఇప్పుడు సంచలనంగా మారింది. తనపై వస్తున్న బినామీ, భూ ఆక్రమణల ఆరోపణలకు చెక్ పెడుతూ.. ఆయన నేరుగా మాజీ ఎంపీ కేశినేని నాని ఆర్థిక మూలాలనే టార్గెట్ చేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకును నాని అడ్డంగా ముంచేశారని, దాదాపు రూ.120 కోట్ల ప్రజాధనాన్ని మొండి బకాయిలుగా మార్చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు. నిబంధనల్లోని లూప్‌హోల్స్‌ను వాడుకుంటూ నాని విజయవాడ 'విజయ్ మాల్యా'లా మారారని, చివరకు ఆయన ఉంటున్న ఇల్లు, వాడుతున్న హోటల్ కూడా బ్యాంక్ ఆధీనంలోనే ఉన్నాయంటూ చిన్ని బాంబ్ పేల్చారు. అయితే, తమ్ముడు వేసిన ఈ రివర్స్ అటాక్‌పై మాజీ ఎంపీ కేశినేని నాని కూడా ఏమాత్రం తగ్గడం లేదు. సోషల్ మీడియా వేదికగా ఆయన రీ–కౌంటర్ ఇచ్చారు. వేల కోట్ల ప్రభుత్వ భూములను ఒక కార్పొరేట్ సంస్థకు కట్టబెట్టే పెద్ద డీల్‌ను తాను సీఎంకు లేఖ రాసి అడ్డుకున్నానని, ఆ ఫ్రస్టేషన్‌తోనే తనపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. న్యాయ వ్యవస్థలో చిన్న లూప్ హోల్ అడ్డంపెట్టుకుని న్యాయస్థానాలనుసైతం కేశినేని నాని తప్పుదోవ పట్టించారని, తనపై పోటీ చేసిన అభ్యర్థుల్ని ఫ్రాడ్ అనటం కేశినేని నానికి అలవాటని కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజారాజ్యం పార్టీ నుంచి బయటకొస్తూ చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లనూ విమర్శించాడు.

## కృష్ణలంక పీఎస్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

-మొదటిపేజీ తరువాయి

వీఆర్‌కు పంపామని సీఎం, డిప్యూటీ సీఎంకు డీజీపీ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమావేశంలో కృష్ణలంక పీఎస్ ఘటనపై చర్చించారు. డీజీపీని పిలిపించి పవన్ ముందు సీఎం వివరణ తీసుకున్నారు. దాదాపు గంటన్నర పాటు సచివాలయంలో చంద్రబాబు–పవన్ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి నేతల మధ్య చర్చ జరిగింది. సాయికృష్ణ అంశమూ చర్చకు రావటంతో డీజీపీ, విజయవాడ సీపీ, ఇంటెలిజెన్స్ ఏడీజీ ఇతర ఉన్నతాధికారులను తన కార్యాలయానికి పిలిపించి ఉన్నతస్థాయి విచారణకు సీఎం ఆదేశించారు.

పలు పాత కేసుల్లో నిందితుడిగా ఉన్న సాయికృష్ణ మార్కాపురంలో ఉండగా, విజయవాడ కృష్ణలంక పోలీసులు వచ్చి తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అనంతరం పోలీసులు తన కుమారుడిని హింసించి చంపేశారని, ఇది లాకప్ డెత్ అని, మృతదేహాన్ని దహనం చేసి ఆనవాళ్లు లేకుండా చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**సాయికృష్ణ వివాదంపై స్పందించిన హైకోర్టు**

మరోవైపు ఈ వివాదంపై స్పందించిన హైకోర్టు, సాయికృష్ణను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది. అయితే గాదె సాయికృష్ణ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదని పోలీసుల తరఫున న్యాయవాది కృష్ణప్రణీత్ హైకోర్టుకు నివేదించారు. వెతికేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. కోర్టు ముందు హాజరుపరిచేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దాంతో విచారణ ఈ నెల 29కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈలోపు ఆచూకీ దొరికితే తమ ముందు హాజరుపరచాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

**పోలీసుల తీరుపై కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం**

సాయికృష్ణ అదృశ్యం ఘటనపై బాధితుడి తల్లి గాదె విజయలక్ష్మి, మేనమామ నవరంగ్ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్‌లో తన కొడుకును విచక్షణారహితంగా కొట్టి, బాత్‌రూమ్‌లో పడేశారని, నాగరాజు అనే వ్యక్తి తన కొడుకును చంపేస్తానని బెదిరించాడని తల్లి విజయలక్ష్మి కన్నీరుమున్నీరయ్యారు. తన కుమారుడు బతికుంటే అప్పగించాలని, లేదంటే కనీసం బూడిదైనా ఇవ్వాలని, ఈ ఘటనకు రాజకీయ రంగు పులమవద్దని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కూటమి ప్రభుత్వం కోసం పనిచేసిన తమకు న్యాయం జరగడం లేదని, ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని మేనమామ నవరంగ్ ప్రశ్నించారు. ఈ కేసులో సీఐని కాపాడేందుకు అమ్మిశెట్టి వాసు అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి బేరసారాలు ఆడాడని ఆరోపించారు. ఈ ఘటనకు కారణమైన సీఐతో పాటు కానిస్టేబుళ్లు బాబురావు, అశోక్, సుబ్రహ్మణ్యం, డ్రైవర్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వం ఈ కేసును సుమోటోగా స్వీకరించి తమ కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రుషికొండ ప్యాలెస్‌ను రిసార్ట్‌గా కొనసాగించడం ఉత్తమమైన మార్గం

-మొదటిపేజీ తరువాయి

ప్యాలెస్ నిర్మించారు. రీడెవలప్‌మెంట్ ఆఫ్ రిసార్ట్స్ పేరుతో జీవోలు ఇచ్చారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంలో కోర్టులనూ మోసం చేశారు. రిసార్ట్స్ అభివృద్ధి పేరుతో రూ.450 కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేయాలనే దానిపై అభిప్రాయాలు స్వీకరించాం. రిసార్ట్‌గానే కొనసాగించడం ఉత్తమమైన మార్గమని భావిస్తున్నాం. రిసార్ట్‌గా మార్చేందుకు ఇప్పటికే కొందరు ప్రైవేట్ వ్యక్తులు ముందుకొచ్చారు. కింద ఉన్న భూమి కూడా ఇస్తే కలిపి డెవలప్ చేస్తామని అడిగారు.

ఒక బ్లాక్‌ను కల్చరల్ బ్లాక్‌గా మార్చి ప్రజల సందర్శనకు ఉంచుతాం. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులు మాత్రమే చేస్తుంది. మా సిఫారసులపై తుది నిర్ణయం సీఎం, కేబినెట్ తీసుకుంటాయి. రుషికొండ ప్యాలెస్‌పై రెండు, మూడు రోజుల్లోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం. రెండు వారాల సమయం ఇచ్చి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఆహ్వానిస్తాం. టాటా, తాజ్, లీలా, అట్మాస్ఫియర్ హోటల్స్ ఆసక్తి చూపించాయి. అధికారిక నోటిఫికేషన్ల ద్వారానే ప్రక్రియ కొనసాగుతుంది. హరిత రిసార్ట్ కూల్చివేసి, నిబంధనలు ఉల్లంఘించి వీటిని నిర్మించారు.

సీఆర్‌జడ్ నిబంధనలను కూడా తుంగలో తొక్కారు. మేం మాత్రం నిబంధనల మేరకు, చట్టపరిధిలోనే ముందుకెళ్తాం. రూ.వందల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఆస్తులను మేం కూల్చం. మరింత మెరుగ్గా ఎలా వాడుకోవచ్చనే దానిపై నిపుణుల సలహాలు తీసుకుంటాం. టూరిజంశాఖ ద్వారా నిర్వహిస్తే ప్రభుత్వానికి గుదిబండగా మారుతుంది." అని మంత్రులు తెలిపారు.

తుది నిర్ణయం సీఎం, క్యాబినెట్?కే : వైఎస్సార్సీపీ ప్రభుత్వం రుషికొండను తొలిచేసి రూ. 452 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన విలాసవంతమైన భవనాలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిని దేనికి వినియోగించాలన్నదానిపై సుదీర్ఘ చర్చలు నడుస్తున్నాయి. ఇందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు ముగ్గురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నేతృత్వంలోని ఈ కమిటీ ఇప్పటికే ఐదుసార్లు సమావేశమైంది. తాజాగా నేడు మరోసారి రుషికొండ భవనాలను పరిశీలించింది. అనంతరం పలు ఈ మంత్రివర్గ ఉపసంఘం పలు సూచనలు చేసింది. రిషికొండ భవనాల వినియోగంపై తుది నిర్ణయం క్యాబినెట్ తీసుకుంటుందని చెప్పింది.

## జ్ఞానేశ్వరి అదృశ్యంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

అలాగే గత 11 రోజులుగా చేపట్టిన గాలింపు చర్యలు, దర్యాప్తు నివేదికను ఆమెకు అందించారు. ఈ క్రమంలో స్పందించిన అనిత అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం బాలిక తోటలో నుంచి నడుచుకుంటూ వెళ్లి అదృశ్యమైన ప్రాంతాన్ని అనిత పరిశీలించారు. కొండ, తోట సరిహద్దు ప్రదేశాన్ని పరిశీలించిన ఆమె అటవీ జంతువులు వచ్చే అవకాశముందా అనే దానిపై పోలీసులను ఆరా తీశారు. దీనిపై స్పందించిన పోలీసులు, అటవీశాఖ అధికారులు కెమెరాలు, డ్రోన్లు ద్వారా పరిశీలిస్తున్నారని హోంమంత్రికి వివరించారు. అలాగే గాలింపుతో పాటు అపహరణ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్ల చిన్నారి అదృశ్యమవడం అత్యంత బాధాకరమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. సాంకేతిక ఆధారాలతో పాటు గ్రౌండ్ లెవెల్‌లో ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలింపు చేపడుతున్నాయని చెప్పారు. చిన్నారి మిస్సింగ్ కేసులో ప్రభుత్వం ఎక్కడా అలసత్వం ప్రదర్శించలేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఈ అంశంపై ఉన్నతస్థాయిలో మానిటరింగ్ జరుగుతోందని పాప ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కేసులో చిన్న అవకాశాన్ని వదలకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతుందని అనిత పేర్కొన్నారు. బాలికను క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అటవీశాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో గాలింపు చేస్తూనే ఇతర కోణాల్లో బృందాలు అన్వేషిస్తున్నాయని తెలిపారు. సీసీ కెమెరాలు, ఫోన్?కాల్స్ విశ్లేషణ జరుగుతుందన్నారు. మృతి చెందిన పెంపుడు శునకం పోస్ట్?మార్టం రిపోర్ట్ కోసం వేచి చూస్తునట్లు అనిత వివరించారు. "పాప ఆచూకీ కోసం పోలీసులు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. సాంకేతిక ఆధారాలతో పాటు గ్రౌండ్ లెవెల్‌లో ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలింపు చేపడుతున్నాం. థర్మల్ డ్రోన్లతో పాటు రాత్రివేళల్లో కూడా స్పష్టంగా చిత్రీకరించే కెమెరాల సహాయంతో చుట్టుప్రక్కల ప్రాంతాలన్నీ పరిశీలిస్తున్నాం. చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రతి ఇంటిని కూడా విచారించారు. ప్రభుత్వం ఎక్కడా అలసత్వం ప్రదర్శించలేదు. ఈ అంశంపై ఉన్నతస్థాయిలో మానిటరింగ్ జరుగుతోంది."

'జ్ఞానేశ్వరి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా భరోసానిస్తుంది. చిన్నారి అదృశ్యం ఘటనకు సంబంధించి సోషల్ మీడియా, కొన్ని యూట్యూబ్ ఛానళ్లలో అసత్య ప్రచారం జరుగుతోంది. దీనివల్ల బాలిక తల్లిదండ్రుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. అంతేకాక ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తాయన్నాయి. అసత్య కథనాలు, నిరాధార ఆరోపణలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని' అనిత హెచ్చరించారు.

# ఆశ్రమ పాఠశాలలను పాత పద్ధతిలోనే యదావిధిగా కొనసాగించాలి

## లంకపాకల(కొయిదా) పాఠశాల గేటుకు తాళం వేసిన తల్లిదండ్రులు,విద్యార్థులు

### విద్యార్థులకు, తల్లిదండ్రులకు మద్దతు తెలిపిన విద్యార్థి,ప్రజా సంఘాలు





**బుట్టాయగూడెం జూన్17(ప్రజాజ్యోతి):-** ఏజెన్సీ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా ఆశ్రమ పాఠశాలల గేటులకు తాళాలు వేయడం,నిరసనలు వ్యక్తం చేయడం, వంటావార్పు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.దీనిలో భాగం గా బుధవారం లంకపాకల (కోయిదా) గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను3 నుండి10వ తరగతి వరకు పాత పద్ధతిలోనే యదావిధిగా కొనసాగించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో కుదించవద్దని అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఉపస ర్పంచ్ చింతల కృష్ణల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు గేటుకు తాళం వేసి ఉపాధ్యాయులను లోపలికి వెళ్ళనివ్వకుండా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు విద్యను దూరం చేయడానికి రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను కుదించివేయడం అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ అధికారులు తీసుకొచ్చిన అస్తవ్యస్తమైన విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వలన గిరిజనులు విద్యార్థులు హాస్టల్ సదుపాయాలను, హక్కులను,ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం పాత పద్ధతి లోనే లంకపాకల ఆశ్రమ పాఠశాలను, ఇతర పాఠశాలలు అన్నింటిని పాత పద్ధతిలోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ కారం లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేసే విధానాలు తీసుకురావడం సరైనది కాదని విమర్శించారు. గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి అభివృద్ధి చెందడానికి దగ్గరగా ఉన్న పాఠశాలలలో అన్ని తరగతులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతర్వేది గూడెం ఎంపిటిసి కొవ్వాసు గోవిందరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గిరిజనులు చదువుకోవడానికి కోసం స్థానికంగా గ్రామాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివలన విద్యార్థులు చదువుకొని సమాజం పట్ల అవగాహన, జ్ఞానాన్ని, ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. గిరిజనులు చదువుకొని అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించకుండా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నారని రేషన్లైజేషన్ పేరుతో పాఠశాలల్లో ఉన్న తరగతులను కుదించి వేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు.లంక పాకల పాఠశాలను మూడు నుండి పదవ తరగతి వరకు కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కరకల పద్మ, గోగుల చంటి, గోగుల కళ్యాణి, చింతల చెల్లమ్మ, కరకాల సుశీల, కెచ్చేల రామ దేవి, కరకాల చిన్నారెడ్డి,కెచ్చల బాలకృష్ణారెడ్డి, గురుగుంట్ల గోపి, కరకాల చంద్రశేఖర్ రెడ్డి, కరకాల నడిపి రాజు, చింతల మహేష్, కరకాల సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

## ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నేతలు, కుటుంబ సభ్యులు



**ఎటపాక, జూన్ 17 (ప్రజాజ్యోతి):**ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత భరోసాగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు పేర్కొన్నారు. ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండా గ్రామానికి చెందిన భూక్యా నాగమణి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.30,786 ఆర్థిక సహాయం చెక్కును బుధవారం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇటీవల భూక్యా నాగమణి తీవ్ర అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, వైద్య ఖర్చులు అధికంగా కావడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో లక్ష్మీపురం టీడీపీ నాయకులు కణితి మధు, ఉండేటి రమేష్‌లను ఆశ్రయించిన బాధిత కుటుంబం తమ సమస్యను వివరించింది. విషయాన్ని తెలుసుకున్న నాయకులు వెంటనే ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా రూ.30,786 ఆర్థిక సహాయం మంజూరై బాధిత కుటుంబానికి అందింది. తమ కుటుంబం కష్టకాలంలో అండగా నిలిచిన లక్ష్మీపురం టీడీపీ నాయకులకు, తమ సమస్యను గుర్తించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉండేటి రమేష్, ఉండేటి వెంకన్న, తేజావత్ బిక్షం, బోడ లింగయ్య, బాదావత్ సూర్యం, బుక్యా చందు, జాటోత్ పవన్, బాదావత్ స్వామి, గుగులోత్ శీను, శ్రీను తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డోన్ కుజర్నలిస్టుల హక్కుల కోసం వినతి పత్రం



**డోన్ (ప్రజా జ్యోతి న్యూస్) జూన్ 17**నంద్యాల జిల్లా డోన్,టౌన్ నందు అకిటేషన్ కార్డుఉన్న జర్నలిస్టులకు, అకిటేషన్ కార్డు,లేని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా సదుపాయాలు కల్పించాలని జర్నలిస్టుల హక్కుల పోరాట సమితి (జీవూా) నాయకులు డిమాండ్ చేశారు.డోన్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ప్రభాకర్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజానికి సమాచారాన్ని అందించే జర్నలిస్టులు అనేక ఆర్థిక, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులకు నెలజీతాలుఉండవు నిరుద్యోగులతో సమానము ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు పిల్లల విద్య విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి విద్యా పరంగా ప్రత్యేక రాయితీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మరియు ఇతర విద్యా సదుపాయాలు అందించాలని కోరారు.అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక కోటా కల్పించడం, ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించడం వంటి అంశాలను కూడా వినతిపత్రంలో ప్రస్తావించినట్లు తెలిపారు తప్పకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ ప్రభాకర్, జర్నలిస్టుల సమస్యలు మరియు వారి డిమాండ్లను పరిశీలించి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. విద్యకు సంబంధించిన అంశాల్లో సాధ్యమైనంత మేర సహకారం అందించేందుకు నా వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కుల పోరాట సమితి నాయకులు, సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మహిళల భద్రత, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### బండిరేవులో అవగాహన సదస్సులో సీఐ వి. కృష్ణ



**ఎటపాక, జూన్ 17 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలంలోని బండిరేవు గ్రామంలో బుధవారం ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ వి. కృష్ణ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్‌లు ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింక్‌ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధిపై దృష్టి సారించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సీఐ పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, మహిళలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ



**నంద్యాల:జూన్=17** ప్రజాజ్యోతి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం నంద్యాల ఇండోర్ స్టేడియం ఆవరణలో యోగాంధ్ర అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా జాయింట్ కలెక్టర్ శ్రీ సూరజ్ ధనుంజయ్ గ, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గారితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు. యోగా నిపుణుల సూచనల మేరకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ మాట్లాడుతూ... యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనలతో ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజాన్ని నిర్మించడం కొరకు మనమందరం ప్రతిరోజు తప్పనిసరిగా యోగా చేస్తూ ఆరోగ్యవంతంగా జీవనం సాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, విద్యార్థులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా యోగాభ్యాసం చేశారు. యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా అధికారులు పిలుపునిచ్చారు.

# పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

**:జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.**



**బాపట్ల, ప్రజాజ్యోతి : జూన్ 16 :** బాపట్ల జిల్లా కేంద్రం పురపాలక సంఘం ద్వారా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. బాపట్ల పట్టణం పరిధిలో పాత బస్టాండ్ కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న పురపాలక సంఘం ద్వారా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్,ఆర్డీఓ లతో కలసి కలెక్టర్ పరిశీలించారు. పురపాలక సంఘం ద్వారా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ పెట్రోల్ బంకు భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నిర్మిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల కు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇక్కడ అందుబాటులో ఉంచాలన్నారు. బుధవారం నాటికల్లా పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల పాలన సందర్భంగా నిర్వహించే నమ్మకం సభ కు సంబంధించి స్థలంన్ని పట్టణం పరిధిలో పరిశీలించారు.కలెక్టర్ వెంట పురపాలక సంఘం కమిషనర్ హాసిని,ఆర్డీఓ హరి కుమార్, తహసిల్దార్ షేక్ షాలీమా, మున్సిపల్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# వీరనారి ఝూన్సీ లక్ష్మీబాయి 168వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** భారత తొలి స్వాతంత్ర్య సమరయోధురాలు, వీరనారి మహారాణి ఝాన్సీ లక్ష్మీబాయి 168వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, పాతపట్నంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ పి. పద్మావతి అధ్యక్షతన, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారసెల్లి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.మొదటిగా మహారాణి ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహానికి జాతీయ నూలు పోగులు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలకులపై అసమాన ధైర్యసాహసాలతో పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి దేశభక్తికి, మహిళా సాధికారతకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. కేవలం 29 సంవత్సరాల వయస్సులోనే మాతృభూమి కోసం ప్రాణత్యాగం చేసిన ఆమె జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆమె జీవితం స్ఫూర్తినిస్తోందని, యువతలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, త్యాగనిరతి వంటి విలువలను పెంపొందించడంలో ఆమె చరిత్ర కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.అనంతరం ఉపాధ్యాయిని శ్రీమతి మంజుష మాట్లాడుతూ, 1857లో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన తొలి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహారాణి ఝాన్సీ లక్ష్మీబాయి ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. భారతదేశ చరిత్రలో ఆమె చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయురాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి. భార్గవి, కె. కల్పన, బి. అరుణ కుమారి, ఎన్. జ్యోతి, ఎస్. రాధ, బి. జయశ్రీ, కె. నాగమణి, కె. సౌజన్య, బి. ప్రమీల, బి. ధనలక్ష్మి, వై. సంతోష్, కె. విజయలక్ష్మి, టి. లక్ష్మి, బి. పార్వతి, పి. అరుణ, టి. స్వాతి, బి. స్వప్న, పి. దుర్గా భవాని, ఎస్. సరస్వతి, ఎన్. దుర్గమ్మ, టి. త్రివేణి తదితరులు పాల్గొన్నారు.వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి అమర్ రహే!జై హింద్! రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్, పాతపట్నం.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద....

**శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ ట్యాంక్ కూల్చివేత**



**బనగానపల్లె:జూన్=17** ప్రజాజ్యోతి ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జేఆర్ ఆదేశాల మేరకు కూల్చివేసిన అర్డబ్ల్యూ ఎస్ అధికారులు అదే ప్రాంతంలో నూతన ట్యాంక్ నిర్మాణం చేపడతాం-ఆర్ డబ్ల్యు ఎస్ అధికారిబనగాన పల్లి పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంతంలోని జర్నలిస్ట్ కాలనీలో తాగునీటి అవసరాల కోసం ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉండటంతో సంబంధిత ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులు బుధవారం కూల్చివేశారు. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు మధ్యాహ్నం ట్యాంక్ పిల్లర్లకు బ్లాస్టింగ్ సామగ్రి అమర్చి కూల్చి వేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారి మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ల క్రితం 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఒహెచ్ ఆర్ ట్యాంకు గత 20 ఏళ్లుగా నిరుపయోగంగా ఉండి కూలిపోవడానికి సిద్ధంగా ఉండిందన్నారు. అకస్మాత్తుగా కూలి పరిసరప్రాంతాల్లోని జనావాసానికి భారీ నష్టం వాటిల్లుతుందని వివిధ ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో మంత్రి ఆదేశాల మేరకు బ్లాస్టింగ్ సామాగ్రితో కూల్చి వేశామని అన్నారు. అవసరాన్ని బట్టి అక్కడ మరో నూతన ఓ హెచ్ ఆర్ ట్యాంక్ నిర్మాణం చేపడతామని వారన్నారు

## ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**నరసన్నపేట,ప్రజాజ్యోతి న్యూస్:**నరసన్నపేట నియోజకవర్గశీ పరిధిలోని జలుమూరు మండలం అల్లాడ గ్రామంలో బుధవారం యం పి టి సి కుటుంబాన్ని యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య తో కలిసి మాజీ స్పీకర్,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పరామర్శించారు. జలుమూరు మండలం అల్లాడ గ్రామ ఎంపీటీసీ మొజ్జడ అరుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని కృష్ణ చైతన్యతో కలిసి పరామర్శించిన తమినేని సీతారాం అనంతరం బాధిత కుటుంబాన్ని మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జిల్లా కార్యదర్శి మొజ్జడ శ్యామలరావు , మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విఠల్ రావు , మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మూకాళ్ళ రాజారావు మండల యూత్ ఉప అధ్యక్షులు కళ్యాణం శ్రీనివాస్, ఎంపిటిసి వెలమల అసిరినాయుడు,సర్పంచ్ బుర్లె అసిరమ్మ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు స్థలాలు అమ్మకూడదు. కొనకూడదు.లీజుకు ఇవ్వకూడదు.అక్రమ నిర్మాణాలు జరపకూడదు. రెవెన్యూ శాఖ.





**అనంతగిరి మండలం. జూన్ 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. కొండిబ పంచాయితీ. దముకు గ్రామ నిరుపేద గిరిజన ప్రజలకు సుమారు 20.సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇల్లు స్థలాలు మంజూరు చేయగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టి జీవిస్తున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఒక గిరిజన వ్యక్తి నుండి దమ్ముకు గ్రామానికి చెందిన గిరిజన నేతరవ్యాపారి ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు స్థలాన్ని లీజుకు తీసుకొని వ్యాపార లావాదేవీల నిమిత్తం అక్రమగోడౌన్ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేశారు . స్పందించిన అధికారులు విచారణ నిమిత్తం కొండిబ పంచాయతీ వి.ఆర్.ఓ ను విచారణ జరిపి అక్రమ నిర్మాణం నిలుపుదల చేయాలని ఆదేశించడంతో వి.ఆర్.ఓ శాంతి కుమారి నిర్మాణ స్థలంలో గ్రామస్తుల సమక్షంలో విచారణ జరిపి వాస్తవాలను గ్రహించి అక్రమ నిర్మాణం నిలుపుదలచేశారు.

## జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి నిధులతో!..

**చేతిపంపు ఏర్పాటు కోసం శంఖుస్థాపన!..**

**తెలుగుదేశంపార్టీ మండల కార్యదర్శి పాయం రామారావు!..**



**వి.ఆర్.పురం,జూన్17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,నిధులతో రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిర్యాల శిరీషా దేవి,సారథ్యంలో వరరామచంద్రాపురం,మండలంములకనపల్లి,పంచాయతీ ములకనపల్లి గ్రామంలో బొగ్గవారి గుంపులో,చేతిపంపు ఏర్పాటు కోసం శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించామని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పాయం రామారావు,తెలిపారు.బొగ్గవారి గుంపులో త్రాగునీరు సమస్య పరిష్కారానికి,ఈ చేతిపంపు ఉపయోగకారంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.పి,ఆకోజు భాగ్యలక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్యప్రకాష్ రావు,మండల కార్యనిర్వహణ కార్యదర్శి తెల్లం అప్పారావు,సీనియర్ నాయకులు బొగ్గ కన్నయ్య,నాగమ్మ,సోమయ్య రమేష్,జల్లి దూలయ్య,తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే ని తప్పుదోవ పట్టిస్తున్న టిడిపి మండల ప్రెసిడెంట్.. అబద్ధాల చేరికలపై 'తెలుగుదేశం కూనవరం మండలం కమిటీ' సమాధానం చెప్పాలి...!



**కూనవరం, జూన్ 17:** ప్రజా జ్యోతి కూనవరం మండలంలో సీపీఎం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కర్ చౌకబారు రాజకీయాలకు తెరలేపారని సీపీఎం మండల కార్యదర్శి బాబు బోరయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం. సీతారామయ్య, మేకల నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు ఆవుల ఉపేంద్ర, మురళి, కర్నాటి శ్రీనివాసరావు, తాలూరి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తరు.ఒక గిరిజన మహిళా ఎమ్మెల్యేను, కావాలనే తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టిస్తూ, ప్రజల్లో ఆమెను పలచన చేసేందుకు భాస్కర్ కుట్రలు పన్నుతున్నారని సీపీఎం నాయకులు మండిపడ్డారు. పొట్లవాయి గూడెం, కరకగూడెం, గొమ్ము అయ్యవారిగూడెం గ్రామాల్లో సీపీఎం నుంచి భారీగా చేరికలు జరిగాయంటూ విడుదల చేసిన ప్రెస్ నోట్‌ను సీపీఎం మండల కమిటీ ఖండించింది.

**సీపీఎం నుండి టీడీపీ లో చేరింది ఎవరు?:** గొమ్ము అయ్యవారిగూడెం లేదా పరిసర గ్రామాల్లో సీపీఎం జెండా పట్టుకుని నడిచిన ఏ ఒక్క కార్యకర్త అయినా మీ పార్టీ కండువా కప్పుకున్నారా? చేరిన ఆ వ్యక్తులెవరో నిరూపించగలరా..?

**సీపీఎం కుటుంబాలు అని ప్రస్తావించడం ఎంతవరకు సమంజసం?:** పార్టీకి ఎలాంటి సంబంధం లేని అమాయక ప్రజలను, ఇతర పార్టీల వారిని చేర్చుకుంటూ.. వారిపై 'సీపీఎం' ముద్ర వేసి ప్రచారం చేసుకోవడం మీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం కాదా...?

**పేరుతో సహా బహిర్గతం చేయాలి!:** సీపీఎం పార్టీ నుండి చేరికలు జరిగాయని అధికారికంగా ప్రకటించారు కాబట్టి.. చేరిన ఆ సీపీఎం నాయకులు లేదా కుటుంబాల పేర్లను తక్షణమే ఆధారాలతో సహా బహిర్గతం చేయాలి.

**ఎడవల్లి భాస్కర్ కుట్రలు ఎవరి కోసం?:** గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం పార్టీ అంటే గౌరవ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కి మంచి గౌరవమే ఉంది. కానీ, స్థానిక టిడిపి మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కర్ తన ఉనికిని చాటు కోవడం కోసం, ఎమ్మెల్యే ని అభాసుపాలు చేయడానికి ఇలాంటి అబద్ధపు చేరికల డ్రామాలు రచించారు.

**తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు:** కేవలం పత్రికల్లో, సోషల్ మీడియాలో హైప్ తెచ్చుకోవడం కోసం ఇలాంటి అడ్డగోలు కట్టు కథలు అల్లితే చూస్తూ ఊరుకోం.

**ఎమ్మెల్యే గౌరవాన్ని పోగొట్టొద్దు:** "గిరిజన మహిళగా, ఈ ప్రాంత శాసనసభ్యురాలిగా ఎమ్మెల్యే శిరీష దేవి పై మాకు గౌరవం ఉంది. కానీ, ఆమె పక్కనే ఉంటూ సొంత లాభం కోసం చూసే ఎడవల్లి భాస్కర్ లాంటి నాయకులు రాసే తప్పుడు స్క్రిప్టులను నమ్మి, సీపీఎం పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదు. గిరిజన ఎమ్మెల్యే గౌరవాన్ని పోగొట్టే పద్ధతిలో స్థానిక టిడిపి నాయకత్వం వ్యవహరిస్తోంది."ఇకనైనా అధికార బలాన్ని చూసుకుని ఇలాంటి మైండ్ గేమ్స్ ఆడటం మానుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడే సీపీఎం కార్యకర్తలను కదిలిస్తే ఊరుకునేది లేదని సీపీఎం మండల కమిటీ హెచ్చరించింది.

## గుండాల ఇసుక రీచ్‌ను వెంటనే ప్రారంభించాలి


**కలెక్టర్‌కు బీజేపీ మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్ ప్రసాద్ వినతి**



**ఎటపాక, జూన్ 17 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలోని ఇసుక రీచ్‌ను తక్షణమే పునఃప్రారంభించి, లబ్ధిదారులకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ను కోరారు. బుధవారం చింతూరులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)లో కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గుండాల ఇసుక రీచ్‌లో ఇసుక సరఫరా నిలిచిపోవడంతో మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు భవన నిర్మాణ పనులు పూర్తిగా స్తంభించిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కొరత కారణంగా నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సామాన్య ప్రజలు సైతం అవసరమైన నిర్మాణ పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొందన్నారు.ఉపాధి కోల్పోయిన నిర్మాణ కార్మికులు ఇసుక రీచ్ మూతపడటంతో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వందలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రోజువారీ కూలి పనులపై ఆధారపడే పేద కుటుంబాలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. గుండాల ఇసుక రీచ్‌ను వెంటనే ప్రారంభించి, పారదర్శకంగా ఇసుకను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో నిర్మాణ రంగానికి ఊరట లభించడంతో పాటు కార్మికులకు తిరిగి ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని, గుండాల ఇసుక రీచ్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగుపడి 57మేకలు మృత్యువాత!..

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి!..**



**వి.ఆర్.పురం, జూన్17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఉరుములతో, మెరుపులతో, గాలివాన బీభత్సం సృష్టించాయి. పిడుగుపడి 57 మేకలు మృతి మృత్యువాత పడ్డాయి.పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం, మండలం రామవరం,పంచాయతీ కోప్పలి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం వచ్చిన బారి గాలివానికి,భారీ నష్టం వాటిల్లిందని,అదే కోప్పల్లి గ్రామానికి చెందిన కారం,మారయ్య,సీతారామయ్య,సీతయ్య,ఉయిక లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య,ఆసు సినమ్మి,తదితర రైతుల మేకలు పిడుగుపడి మృతి చెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపోయినరైతులువేడుకొన్నారు.

# గొల్లప్రోలు మండలంలో రూ.50 లక్షల 'పీఎం కేఎస్‌వై 2.0' చెరువుల అభివృద్ధి పనుల పరిశీలన

**గొల్లప్రోలు జూన్ నెలాఖరుకు పనులు పూర్తి కావాలి: డ్వామా పీడీ ఎస్. మధుసూదన్ ఆదేశం**

**చేబ్రోలు, కొత్తలంక, ఏపీ మల్లవరం, ఏకే మల్లవరం, వన్నెపూడి గ్రామాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు**





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి )**గొల్లప్రోలు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ( 2.0) - వరి దిగుబడి స్థిరత్వం, నీటి సంరక్షణ పథకం కింద రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ చెరువుల అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డ్వామా ) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ ) ఎస్. మధుసూదన్ మండలంలో విస్తృతంగా పర్యటించి, పనుల నాణ్యతను తనిఖీ చేశారు.

**గ్రామాల్లో పనుల పురోగతి పరిశీలన:**

ఈ పర్యటనలో భాగంగా అధికారులు చేబ్రోలు కొత్తలంక వారి చెరువు, ఏపీ మల్లవరం మంచినీటి చెరువు, ఏకే మల్లవరం మంచినీటి చెరువు, మరియు వన్నెపూడి మంచినీటి చెరువులను సందర్శించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పీడీ సునిశితంగా పరిశీలించారు.

**వాకింగ్ ట్రాక్ పూర్తి.. మిగిలిన పనులు వేగవంతం చేయాలి:**

చెరువుల ఆధునీకరణలో భాగంగా ఇప్పటికే గట్టు బలపరచడం, ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ నిర్మించే పనులు విజయవంతంగా పూర్తయ్యాయని పీడీ మధుసూదన్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ఇంకా పెండింగ్‌లో ఉన్న సోలార్ లైట్లు అమర్చడం, సందర్శకుల కోసం బెంచీలు ఏర్పాటు చేయడం, మరియు పిల్లల ఆటల పరికరాల (చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్) పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. చెరువుల సుందరీకరణ పనులన్నీ రాబోయే జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని హెచ్చరించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో డ్వామా పీడీ ఎస్. మధుసూదన్‌తో పాటు జోనల్ కో-ఆర్డినేటర్ (జోకో) బాలాజీ, ఉపాధి హామీ పథకం ఏపీవో (ఏపీవో ) బెజవాడ సత్యనారాయణ, జూనియర్ ఇంజనీర్ (జె ఈ ) రాంజీ, ఉపాధి హామీ (ఎంజైరేగ్స్ ) క్షేత్రస్థాయి సిబ్బంది, మరియు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా

## అంబుడ్స్ మ్యాన్






**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు మండలం లక్ష్మీపేట గ్రామ కోనేరు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎం.జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ విభాగానికి చెందిన జిల్లా అంబుడ్స్ మ్యాన్ ఐ గురుమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. పనికి పొందుతున్న వేతనం తెలుసుకుని వారి హక్కులు, భాధ్యతలు తెలియ జేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న సన్నకారు రైతులు భూములలో పొలము లేదా పొలం గట్ల పై అదాయాన్నిచ్చే పండ్ల తోటలకు సంబందించిన కొబ్బరి, మామిడి, జీడీ, సపోటా, మునగ, పనస, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ మొదలగు మొక్కలు నాటితే వాటి పెంపకం పై అవగాహన కల్పించారు.ఆయా మొక్కల పెంపకానికి గరిష్టంగా మూడు సంవత్సరంలు వరకు రైతులకి ఉపాధి హామీ నిధులతో ఆర్థిక సహకారం అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి వున్న రైతులు ఎం డి ఓ కు తెల్లకాగితం పై ఎన్ని సెంట్లలో ఏ రకం మొక్కలు నాటుతారో తెలియ జేస్తూ ధరకాస్తు వ్రాసి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లేదా ఏ పి ఓ, ఈ సి లకు అందజేసి లబ్ది పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏ పి ఓ. పైల. శ్రీనివాస్ టి ఏ. టి. నటరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.

## సర్ సర్వే గురించి ఎమ్మార్వోని అడిగి తెలుసుకున్న వైసీపీ నాయకులు



**కౌతాళం,జూన్ 17 ప్రజా జ్యోతి** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఇంటింటా సర్వే సందర్భంగా బిఎల్ఓ అధికారులు మరియు ఓటర్లుకు సంబంధించిన విషయాలును ఎమ్మార్వో ను అడిగి తెలుసుకున్న కౌతాళం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మరియు వైఎస్ఆర్సిపి మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు దేశాయి ప్రహ్లద ఆచారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం నిర్వహించిన(సర్) ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల ఇంటింటా సర్వే గ్రామ బూత్ లెవెల్ అధికారులు మరియు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు బూత్ కన్వీనర్ లతో కలిసి ప్రతి ఓటర్ సమస్యలను విని పరిష్కారం చూపుతూ,దీని ద్వారా అక్రమ, డూప్లికేట్ ఓట్లను తొలగించి,అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా వైఎస్ఆర్సిపి కౌతాళం మండలం బుత్ కమిటీ సభ్యుల కు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎ పి. వెంకటరామిరెడ్డి,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, మాజీ సర్పంచ్ పాల్ దినకర్,ఎంకబ్రం రెడ్డి, రామస్వామి,నర్సిరెడ్డి, సక్రి శ్రీరామ్,ఖాలిల్ మరియు వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు మరియు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు, పవర్ మధ్య నలిగిపోతున్న కడప రైతులు

**సి.కె. దిన్నె, జూన్ 17 ప్రజాజ్యోతి -- శ్రీరామ్** చింతకొమ్మదిన్నె (సి.కె. దిన్నె) మండలంలో గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ప్రసార (ట్రాన్స్‌మిషన్) లైన్ల నిర్మాణం వివాదాస్పదంగా మారింది. రాష్ట్రంలోని గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను జాతీయ గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చేపట్టిన ట్రాన్స్‌మిషన్ టవర్ల నిర్మాణ పనులు స్థానిక వ్యతిరేకత కారణంగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.ప్రాజెక్టు ప్రభావిత రైతులు మాట్లాడుతూ, ట్రాన్స్‌మిషన్ టవర్లు భూముల్లో ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు కొంత ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. భూమి వినియోగంపై కొన్ని పరిమితులు ఏర్పడే అవకాశమున్నందున, తగిన పరిహారం అందిస్తే ప్రాజెక్టుకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.మరోవైపు, కొందరు భూస్వాములు ట్రాన్స్‌మిషన్ లైన్ల ఏర్పాటుపై తమకు అభ్యంతరం లేదని, అయితే కొన్ని వర్గాల ఒత్తిళ్ల కారణంగా బహిరంగంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించలేకపోతున్నామని పేర్కొన్నారు.ఇటీవల ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లిన కొందరు వ్యక్తులు కార్మికులను అడ్డుకోవడంతో టవర్ల నిర్మాణం నిలిచిపోయినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. దీంతో పరిహారం కోసం ఎదురు చూస్తున్న రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.పేరు వెల్లడించని ఓ రైతు మాట్లాడుతూ, "మా పేరు వెల్లడించని ఓ రైతు మాట్లాడుతూ, "మా ఖాతాల్లో పరిహారం జమ కాకపోతే మీ పరిహారం కూడా రాకుండా చూస్తామని కొందరు హెచ్చరించారు" అని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు రైతులపై ఒత్తిడి ఉందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి.అధికారుల సమాచారం ప్రకారం, ట్రాన్స్‌మిషన్ కారిడార్ పరిధిలోని రైతులు భూమి యాజమాన్యాన్ని కోల్పోకుండా పరిహారం లేదా లీజు రూపంలో అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది. అయితే పనులు నిలిచిపోవడంతో ఆ ప్రయోజనాలు ఆలస్యమవుతున్నాయని తెలుస్తోంది. పొరుగు జిల్లాలైన అనంతపురం జిల్లా ప్రాంతాల్లో ఇప్పటికే ఇలాంటి ట్రాన్స్‌మిషన్ టవర్లు ఏర్పాటు చేసిన భూముల్లో రైతులు యథావిధిగా వ్యవసాయం కొనసాగిస్తూ అదనపు ఆదాయం కూడా పొందుతున్నట్లు సమాచారం. దీంతో అక్కడి అనుభవాలను రైతులకు వివరించి అపోహలను తొలగించాలని పలువురు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత ప్రాజెక్టు సంస్థలు నేరుగా రైతులతో సమావేశాలు నిర్వహించి పరిహారం, భూముల వినియోగం, భద్రత, సాగుపై ప్రభావం వంటి అంశాలపై పూర్తి స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని వారు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటుహక్కును కలిగి ఉండాలి

**రత్నరాజు, ప్రసాద్**

**శరవేగంగా జిన్నూరులో ఓటర్ సర్వే**



**పోడూరు, (ప్రజా జ్యోతి), - జూన్ -16 :** ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని, ఓటు హక్కు ద్వారానే సమర్థవంతమైన నాయకులను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని ఒక అవకాశం కల్పించేందుకు, పప్పు పులి లేని ఖచ్చితమైన వాటర్ జాబితా ఏర్పాటుకు ముఖ్య ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని బూత్ కన్వీనర్లు సూచించారు. ఆచంట ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, జిందూరు సొసైటీ అధ్యక్షుడు, డిసిసిబి మాజీ డైరెక్టర్ దేవల ప్రసాద్, మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షులు, డిసి వైస్ చైర్మన్ దేవల శ్రీరామ కోటి మోహన్ అన్నారు. జిన్నూరులో బీఎల్వో లు, 10, 11,12, 13, 14 టిడిప బూత్ కన్వీనర్ ఆచంట సాయిరాం, జిన్నూరు మాజీ ఉపసర్పంచ్ ఎలకల శ్రీనివాస్, జయరాజు , పాటి శ్రీనివాస్, రెడ్డి ఆనంద్ కుమార్, కుక్కల దుర్గాప్రసాద్, కుక్కల సత్యనారాయణ వేడింగి నీటి సంఘం అధ్యక్షులు, చొప్పల శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీరామ్ జక్కం చెట్టి మధుసూదన్ రావు తెలుగు యువత పాలవలస తులసీరామ్ జడ్డు సూరిబాబు యూత్ అధ్యక్షులు తాడి అన్నాజీ కలిసి బుధవారం ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందించారు. ఈ సందర్భంగా రత్న రాజు, ప్రసాద్ మాట్లాడుతూ పాలకొల్లు శాసనసభ్యులు, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు అర్హుడైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని ఉద్దేశంతో సమగ్ర సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు అన్నారు. ఈ క్రమంలో ఆయా పోలింగ్ కేంద్రాలకు చెందిన బిఎల్వోలు ప్రతీ ఇంటికి వచ్చి సర్వే చేపడతారన్నారు. ప్రతీ ఇంటికి బిఎల్వోలు వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలు అందిస్తారని వాటిని ఒటర్లు, లేదా నివాసితులు పూర్తి చేసి అందించాలన్నారు. బిఎల్వోలు నివాసాలకు వచ్చినప్పుడు ఎన్నికల కమీషన్ తెలిపిన 12 అంశాల్లో ఏదొక ఆధారం చూపాలన్నారు. కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ జిరాక్స్, 2002 ఓటింగ్ ప్రకారంగా 40 ఏళ్ల తక్కువ వయసు కలిగిన కోడళ్ళు తల్లి, తండ్రి, తాతయ్య, ఒక కుటుంబ సభ్యుని ఓటర్ ఐడి వివరాలు తెలపాల్సి ఉందన్నారు.అర్హులైన ఏ పౌరుడు ఓటు హక్కును కోల్పోకుండా బీఎలీలు, బీఎల్ఎలు సమన్వయంతో ప్రత్యేకఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకే ఈ సమగ్ర ఓటర్ సర్వేను ఎన్నికల కమిషన్ చేపట్టిందని స్పష్టం చేశారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ సెక్రెటరీ గిరికి గోపాలకృష్ణ (జీకే), నరసాపురం పార్లమెంటరీ దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షుడు శంకు సుబ్రహ్మణ్యం , బిరుదు కోట రాజేష్ ఎలకల సురేష్ నాయుడు సోషల్ మీడియా తడపల పెద్ది లక్ష్మి బొడ్డడ శైలజ బి ఎల్ ఓ రావూరి కుమారి జనసేన గుబ్బల ఉద య భాస్కర్ బిజెపి కనుమూరి గోపాలకృష్ణంరాజు ఈ పి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కామ్రేడ్ కందుల శ్రీనివాస్‌కు ఘన నివాళి

### నందిగామలో ఘనంగా 5వ వర్ధంతి సభ

### స్తూపం వద్ద నివాళులర్పించిన సీపీఎం నాయకులు, గ్రామస్థులు

### రాజకీయాలకతీతంగా పోరాడిన నిస్వార్థ యోధుడు: ఐ.వి, సీపీఎం నాయకులు




**ఎటపాక, జూన్ 17 (ప్రజాజ్యోతి):** రాజకీయాలకు అతీతంగా నిస్వార్థ ప్రజాసేవ చేసి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అమరజీవి కామ్రేడ్ కందుల శ్రీనివాస్ అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. కొనియాడారు. మండల పరిధిలోని నందిగామ సెంటర్లో ఉన్న కామ్రేడ్ కందుల శ్రీనివాస్ స్తూపం వద్ద ఆయన 5వ వర్ధంతి సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి కాకా అర్జున్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐ.వి., శాఖ కార్యదర్శి కందుల సతీష్‌లు కామ్రేడ్ కందుల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు సీపీఎం సీనియర్ నాయకుడు పులుసు సూర్యనారాయణ స్తూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఐ.వి. మాట్లాడుతూ, కరోనా మహమ్మారి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కందుల శ్రీనివాస్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించారని గుర్తు చేశారు. ప్రజాసేవలో భాగంగానే కరోనా బారిన పడి ఆయన మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీస్తూ ప్రజల పక్షాన నిలిచిన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శివర్గ సభ్యులు పులుసు బాలకృష్ణ, స్థానిక నాయకులు పులుసు సత్యనారాయణ పులుసు కోటేశ్వరరావు, జంగిలి రాములు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, పార్టీ శ్రేణులు పాల్గొని కామ్రేడ్ కందుల శ్రీనివాస్‌కు ఘన నివాళు లర్పించారు.

# ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా!..

### వి.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల!..

### హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు!..అజయ్ కుమార్!..





**వి.ఆర్.పురం,జూన్17(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రైవేట్ పాఠశాలకు ఏమాత్రం తీసిపోకుండా ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలు,10.వ తరగతి,విద్యార్థులు తల్లి దండ్రులుతో ప్రత్యేక అవేర్నెస్ పోగ్రామ్,క్రమశిక్షణ గురువుపట్ల అంకిత భావం,విధేయత చదువు పట్లఆసక్తి ఉండాలని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, స్పష్టం చేశారు. బుధవారం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలకు ఎక్కడా తీసిపోకుండా వాటికిధీటుగా ప్రభుత్వ విద్యాలయాలు విద్యా అభివృద్ధి కల్పనలో అన్ని ఫలితాల్లో అగ్రగామిగా ఉన్నాయని వి.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ప్రత్యేక అవగాహన విద్యలో ఏవిధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై పలుచూచనలు చేశామన్నారు.చేశారు. పాఠశాలలో ప్రభుత్వం ఎన్నడు లేనివిధంగా మౌలికసదుపాయాలు అదనపుతరగతిగదులు మెరుగైనక్రమశిక్షణ సువిశాలమైన పాఠశాల ప్రాంగణం వి.ఆర్.పురంజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సొంతమని ఆయన అన్నారు. పిల్లలుచదువులు కేవలం ఒక్క ఉపాధ్యాయులు మాత్రమే కాదని వారివిద్యా అభివృద్ధిలో తల్లిదండ్రులు బాధ్యత కూడా అవసరంఉందని గుర్తించాలని, సూచించారు.ప్రైవేట్ పాఠశాలకురాని ఫలితాలు ప్రభుత్వ విద్యాలయాలు నూటికినూరుశాతం ప్రథమస్థానం, ఉంటుందని అటువంటి పాఠశాలలో చదివే అవకాశం ప్రతివిద్యార్థిఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు భవిషత్ ప్రణాళిక బోధన విధివిధానాలుపై ఉపాధ్యాయులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి,రాజేశ్వరి అనురాధ, సత్తిబాబు ప్రసాద్,సుబ్బారావు, రాజేష్,చైతన్య,అన్వర్,శ్యామల శ్రావణి, బొర్రా నవీన్ కుమార్,కృష్ణ,రమేష్,ఎస్ చంద్రరావు, శిరోమణి, సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు,తదితరులు హాజరయ్యారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై సిపిఐ ఆగ్రహం




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజాజ్యోతి)** ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయని, దీనిని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు, ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు బద్వేల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్ల దోపిడీకి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని ఆరోపించారు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 20 శాతం వరకు ఫీజులు పెంచారని, స్టేషనరీ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ. 2 వేల నుంచి రూ. 5 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఇదే పరిస్థితి నెలకొందని ఎంఆర్పీ కంటే ఎక్కువ రేట్లకు పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను అమలు చేయకుండా ఇష్టానుసారంగా వసూళ్లు చేస్తున్నారన్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్ ఫీజు, వ్యాన్ ఫీజు, డ్రెస్, షూస్ పేరుతో రకరకాల ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. జిల్లా డీఈవో ఈ వ్యవహారాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. తమిళనాడు ప్రభుత్వం తరహాలో ప్రైవేట్ స్కూళ్లలో ప్రతి సెక్షన్‌కు వసూలు చేయాల్సిన ఫీజు మేరకు రేట్ల బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు నియంత్రించ లేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, జీఎల్ నరసింహ, విజయమ్మ, రవణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఆర్థిక దోపిడీని అరికట్టాలి

**విద్యను సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి**

**యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, లను స్కూల్లో విక్రయించే విద్యా సంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న.ఉదయ్**




**బేతంచెర్ల: జూన్ 17,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలంలో సామాన్య, పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న.ఉదయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ....విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా మేము నిర్ణయించిందే ఫీజు అని లక్షల రూపాయలను తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి వ్యాపారం నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే ఎన్నికల ప్రచారం తలపించే విధంగా రంగురంగుల కరపత్రలతో అసత్య ప్రచారాలు నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి యూని ఫామ్ బుక్స్ షూ టై బెల్టు లను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మండల ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ, మధు, గౌరీ ఉదయ్, ఖదీర్, మహమ్మద్, మధుకుమార్, శివ, హమీద్, విష్ణు, మురళి, ఉపేంద్ర, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పల్లంకుర్రు జాతరలో పాల్గొన్న ప్రముఖులు

### గబ్బర్ సింగ్ నిర్మించిన పల్లంకుర్రు బస్సు స్టేండ్ ప్రారంభించిన వంగవీటి రాధా





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతరలో పాల్గొన్న ప్రముఖులు వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా పాల్గొన్నారు అనంతరం పల్లంకుర్రు ప్రముఖ పారిశ్రామిక వేత్త గబ్బర్ సింగ్ నిర్మించిన బస్సు స్టేండ్ ప్రారంభించారు వీరి వెంట ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు, డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు గుత్తుల సాయి,మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, జక్కంపూడి గణేష్, గంధం పల్లంరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా సేవ చేస్తున్న కొందరికి వంగవీటి రాధా చేతులమీదుగా సన్మానం చేయడం జరిగింది

# రెండేళ్ల పాలన బజాజ్ విశ్వాసానికి నిదర్శనం

: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకుని ప్రజాదరణతో దూసుకుపోతోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల విజయోత్సవం సందర్భంగా స్థానిక బీరప్ప బలిజ కళ్యాణ మండపం వరకు పెద్ద సంఖ్య లో విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే సోదరుడు గుంత కల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు, జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, నాగసముద్రం శ్రీదేవి మరియు కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రెండు సంవత్సరాల బహిరంగ సభకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సుపరిపాలన కొనసాగిస్తుం దని, సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునా దులు వేసిందని చెప్పారు. పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు కల్పన లో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందన్నారు. నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం 2 సంవత్సరాలలో గుంతకల్లు రోడ్డు 30 కోట్ల రూపాయలతో అలాగే గుత్తి మండలం మరియు పట్టణం ప్రతి గ్రామాలలో సిసి రోడ్లు, బిటి రోడ్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వ అని తెలియజేశారు. ముఖ్యంగా కసాపురంలో వెలిసినటువంటి శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం అభివృద్ధి ఇలాగే ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ఇంటిలో బడికి వెళ్లే ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకు ఒక్కొక్కరికి 15000





రూపాయలు తల్లి అకౌంట్లో జమ చేస్తున్నారని, రైతులకు అన్నదాత సుఖీభవ సంవత్స రానికి 20000 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అవ్వ తాతల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 3000 నుంచి 4000 పెంచడం ఇలాగ ఎన్నో అభివృద్ధి పను లు మన కూటమి ప్రభుత్వం చేసిందని తెలియజేశారు. అలాగే జరగబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లలో మన కూట మి ప్రభుత్వం తరఫున ఎవరు పోటీ చేసిన గెలిపించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి బహుమతిగా మన గుంతకల్లు నియోజవర్గం నుంచి అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

## ఒమ్మంగిలో క్షయ నిర్మూలన ర్యాలీ

--75 మందికి ఛాతీ ఎక్స్‌రేలు

--15 మంది అనుమానితుల గుర్తింపు



**కాకినాడ జిల్లా జూన్ 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి గ్రామంలో బుధవారం క్షయ నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గీతాసుధ ప్రారంభించారు.వంద రోజుల టీబీ క్యాంపెయిన్‌లో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 75 మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించగా,15 మందిని టీబీ వ్యాధి అనుమానితులుగా గుర్తించి తదుపరి పరీక్షలు,వైద్యం కోసం ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు.క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని డాక్టర్ గీతాసుధ తెలిపారు.ఎక్స్‌రే పరీక్షల ద్వారా ముందస్తు నిర్ధారణ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషశ్రీ, స్థానిక నాయకులు కొప్పన నాని,రామిశెట్టి సీతారామయ్య,సత్యంశెట్టి సీతారామ్,రామకుర్తి కామేష్, సుంకర సోమరాజు,టీబీ సూపర్‌వైజర్ అనిల్, హెల్త్ సూపర్‌వైజర్ కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జువ్వల శ్రీనివాస్, డీఎస్ఎన్ మూర్తి, ఏఎన్ఎం వీరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు కాసులమ్మ, ప్రియాంక, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాట్రేనికోనలో ఘనంగా మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు



**కాట్రేనికోన, ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన గేటు సెంటర్‌లో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మంత్రి కాట్రేనికోన కు చేరుకున్న సందర్భంగా అభిమానులు, శెట్టిబలిజ యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చుతూ, పూలమాలలు వేసి, నినాదాలతో ప్రాంతమంతా సందడిగా మార్చారు. అనంతరం గేటు సెంటర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేత కట్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు కేక్ తినిపించి పూల గుచ్ఛాలు అందజేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు నాయకులు, యువకులు మంత్రితో కలిసి ఫోటోలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా సేవలో మంత్రి వాసంశెట్టి సుభాష్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి శ్రీనివాస్, కముజు లక్ష్మీ రమణారావు, శీలం సూర్యనారాయణ, కాండ్రేగుల సత్యప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శెట్టిబలిజ సంఘ నాయకులు, అభిమానులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


## దొంతికుర్రు పల్లం వీబీజీ రామ్ జీపనులను ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు క్షేత్రస్థాయి పరిశీలన



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన లో కొంతమంది ఉపాధిశ్రామి కులకు వేతనం జాప్యం జరుగుతుందన్న విషయంపై తక్షణ చర్యలు చూపి వేతనం సమకూరే విధంగా చర్యలు చూపాలని దొంత్తుకుర్రు మరియు పల్లం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్నా వీబిజీ పనులను పరిశీలించిన కాట్రేనికోన మండ లం అభివృద్ధి అధికారిబి రాజేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో మస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక చికిత్సకి సంబందించిన కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. వడదెబ్బకు గురి కాకుండా ఉపాధి శ్రామికులు తగు జాగ్రత్తలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

## రక్తహీనతతో బాధపడుతున్న మహేశ్వరి అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం ఇప్పించిన ప్రాణదాత సేవా సమితి

రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి




**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** పట్టణంలో సాయి కృష్ణ హాస్పిటల్ నందు మహేశ్వరి అను పేషంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా పేషెంట్ తరఫున వారు ప్రాణదాత సేవా సమితి సభ్యుడు తిప్పన్న ని సంప్రదించగా బి పాజిటివ్ రక్తదాత అయినటువంటి బోయ సురేష్ వెంటనే స్పందించి గుంతకల్లు గోపి బ్లడ్ బ్యాంక్ కొచ్చి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించిన రక్తదాత ఎన్ని పనులు ఉన్నా వదులుకొని వచ్చి రక్తదానం చేయడానికి వచ్చిన బి పాజిటివ్ రక్తదాత బోయ సురేష్ కి ప్రాణదాత సేవా సమితి తరఫున ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. రక్తదానంలో పాల్గొన్నవారు 108 సార్లు రక్తదాత తిప్పన్న, హస్సేన్, పరశురాం, హనుమంతు, బర్మశాల రఘు, రవిశంకర్, అది, రాజు గఫూర్, ఏఎన్ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం వినతి



**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని 37 వార్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో వచ్చన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ కి బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత నెల మే 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు పట్టణంలో పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలు మంచినీటి పైప్లైన్లు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, మంచినీటి సమస్యలు పాదయాత్ర బృందం దృష్టికి రావడం జరిగింది. ఈ సమస్య లు పరిష్కరించాలని గత నెల 15వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాలను కమిషనర్ కి ఇవ్వడం జరిగింది. దాదాపుగా నెల గడిచిన తర్వాత కూడా వార్డులలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు ఇప్పటికై నా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు తక్షణమే వార్డులు పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు జగ్గిల్లి రమేష్, సురేంద్ర, ఉల్లిగప్ప పాల్గొన్నారు.

## రంపచోడవరంలో కూటమి విజయోత్సవ సభను విజయ వంతం చెయ్యండి: మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు

భారీగా తరలిరావాలని నాయకులు కార్యకర్తలకు పిలుపు..



**దేవీపట్నం జూన్ 17(ప్రజాజ్యోతి):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గ స్థాయిలో గురువారం నిర్వహించనున్న విజయోత్సవ సభకు భారీ ఏర్పాట్లు చేసినట్లు దేవీపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోళ్ళ చంటి బాబు తెలిపారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సభకు శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల సీనియర్ నాయకులు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, మహిళా కమిటీలు, పంచాయతీ, గ్రామ కమిటీ సభ్యులు, బూత్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 9 గంటలలోగా సభా ప్రాంగణానికి చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న పిన్నింటి

- మృతురాలి కుటుంబానికి భానోజీ పరామర్శ
- ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**రణస్థలం మండలం రణస్థలం పంచాయతీకి చెందిన పెద్దాడ పార్వతి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలిసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎప్పటి నుండో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ,సేవా కార్యక్రమాల్లో ముందుండే భానోజీ నాయుడు మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ ,సామాజిక బాధ్యతగా మృతురాలి కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి వెంకట రమణ, జనసేన నాయకులు సువ్వాడ రామారావు పైడితల్లి నాయుడు కుప్పిలి అప్పారావు, కర్లీ సీతారాము, కరిమెళ్ళ సత్యం, ఇప్పర్తి సత్యరాజ్ కరిమెళ్ల త్రినాథ కాదుర్లి పైడి రాజు పరిమెళ్ళ గోవింద పరిమెళ్ల రమేష్ రాము గారు, పెద్దాడ లక్ష్మణ ముంగాన అప్పారావు పెద్దలు, యువత, పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి రాధా,రంగా మిత్రమండలి యూత్ ఉపాధ్యక్షులుగా నాని



**తాళ్లపూడి, జూన్ 17, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్ర, తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్‌కు తూర్పు గోదావరి జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా కొవ్వూరు నియోజక వర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన పప్పుపుల లక్ష్మణరావు (నాని) ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ మరియు సభ్యుల తరఫున హృదయపూర్వక నానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్ట్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు (కాళ్ళపాలెం బుజ్జి) ఈ నియామకాన్ని ప్రకటించారు. త్వరలో అన్ని జిల్లాల కమిటీలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఎల్లప్పుడూ రాధా రంగా అభిమానులకు తోడుగా ఉంటామని నాని పేర్కొన్నారు.తూర్పు గోదావరి జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్మన మణి బాబు లక్ష్మణరావు నియామకాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో పాటు యువతను సంఘటితం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. జిల్లా స్థాయి యూత్ కమిటీల ఏర్పాటులో భాగంగా ఈ నియామకం జరిగింది.





## ఎమ్మార్వో ఎంపీడీవో ఆధ్వర్యంలో బీఎల్‌ఏలకు ఎస్ఐఆర్‌పై అవగాహన సమావేశం

**రామాపురం జూన్ 17 ప్రజా జ్యోతి** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏ) తో ఎమ్మార్వో మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.అధికారులు మాట్లాడుతూ, ఓటరు జాబితా పారదర్శకంగా మరియు తప్పులులేకుండా ఉండేలా, ఒక్కరికీ ఒక్క చోటే ఓటు ఉండాలని బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించాలని, ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలని కోరారు.సమావేశంలో బీఎల్‌ఏలు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ క్యాడెట్లకు ట్రాఫిక్, సైబర్ భద్రతపై అవగాహన

## ఆదిత్య యూనివర్సిటీలో డిజిటల్ తరగతులు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు



**కాకినాడ జిల్లా జూన్ 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఎన్‌సీసీ శిక్షణ పొందుతున్న 9 (ఎ ) ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్) ఎన్‌సీసీ క్యాడెట్లకు బుధవారం ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్-1 సిఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియోల ద్వారా విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నగదు రహిత చికిత్స పథకం గురించి విద్యార్థులకు వివరించారు.ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్లు, మైనర్ల వాహనాల నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జీబ్రా క్రాసింగ్‌లు లేని ప్రాంతాల్లో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్ నివారణపై కూడా సూచనలు చేశారు.డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌ల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.పరిసరాల్లో మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయం గుర్తిస్తే వెంటనే 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్ యాప్‌లు, నకిలీ ఉద్యోగాల పేరుతో జరిగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టుల వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అత్యవసర సేవల కోసం 112, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, మాదకద్రవ్యాల సమాచారం కోసం 1972 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్ ఎన్. రమేష్,ఎన్‌సీసీ గ్రూప్ కెప్టెన్ పి. ప్రవీణ్ బాబు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తన పంపిణీ






### అర్హులైన ప్రతి రైతుకు వేరుశనగ అందజేస్తాం

### మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి

**కంబదూరు, జూన్ 17:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ గోదాంలో 40 శాతం సబ్సిడీతో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. రైతులు సకాలంలో సాగు పనులు చేపట్టేందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి రైతుకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వర్షాలు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనులను వేగవంతం చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఏవో మాట్లాడుతూ కే6 రకం2500 క్వింటాలు టి సి జి ఎస్ రకం వేరుశనగ 200 క్వింటాలు రావడం జరిగిందన్నారు ఒక బస్తా సబ్సిడీ పోను 1836 రెండు బస్తాలకు3 672 మూడు బస్తాలకు గాను 5508 ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఆవుల తిప్పేస్వామి, యంగ్ ఇండియా భాష, సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, తలారి ఎర్రిస్వామి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, రాజా,మల్లికార్జున ఎ ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోలో బ్లేమ్ గేమ్



**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేయాల్సిన మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రాజెక్టు ఇప్పుడు తీవ్రమైన రాజకీయ చదరంగంలో చిక్కుకుంది. కేవలం మౌలిక వసతుల ప్రాజెక్టుగా సాగాల్సిన మెట్రో వ్యవహారం కాస్తా, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర రాజకీయ యుద్ధానికి దారితీసింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మొదటి దశ మెట్రోను దాదాపు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ముగిసిందని, జపాన్ ఆర్థిక సాయంతో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రూ. 13,600 కోట్ల రుణం లైన్ క్లియర్ అయిందని భావిస్తున్న తరుణంలో కేంద్రం నుంచి బ్రేకులు పడ్డాయనే వార్త ఒక్కసారిగా దుమారం రేపింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్ అండ్ టీ సంస్థ మొదటి దశలో భారీ నష్టాలు రావడంతో రెండో దశ 122 కిలోమీటర్ల విస్తరణను చేపట్టేందుకు నిరాకరించిందని తెలిపారు. కేంద్రం సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం రూ. 30,000 కోట్ల విలువైన మెట్రో ఆస్తులను రూ. 15,000 కోట్లకు కొనుగోలు చేయడానికి సిద్ధపడిందని, జపాన్ సంస్థ నుంచి వచ్చిన రూ. 13,600 కోట్ల రుణాన్ని ఐఆర్ఎఫ్సీ ద్వారా కేవలం 4 శాతం వడ్డీకే రీఫైనాన్స్ చేయడానికి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్ర వాటాగా రూ. 1,400 కోట్లు కూడా చెల్లించామన్నారు. అయితే, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రాజకీయ కారణాలతో, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఈ నిధుల బదిలీని అడ్డుకున్నారని రేవంత్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కిషన్ రెడ్డి పగలు బీజేపీలో, రాత్రి వేళ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ కేంద్రానికి ఇష్టం లేకపోతే ఎన్‌ఓసీ ఇస్తే రాష్ట్రమే పూర్తి భారాన్ని మోస్తుందని సవాల్ విసిరారు.ముఖ్యమంత్రి ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అంతే తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు వ్యతిరేకం కాదని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఇప్పటికే దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం నిధులు కేంద్రమే ఇవ్వబోతోందని, ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసేటప్పుడు సమగ్ర పరిశీలన అవసరమని పేర్కొన్నారు. తనపై రేవంత్ రెడ్డి చేస్తున్నవన్నీ అభూతకల్పన లని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందిందని, ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించడానికే ఈ మెట్రో డ్రామా ఆడుతున్నారని రివర్స్ అటాక్ చేశారు. సీనియర్ జర్నలిస్టులతో కమిటీ వేసి నిజాలు నిరూపిస్తే తాను రాజీనామాకైనా సిద్ధమని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.ఈ వివాదంలోకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు కూడా ఎంట్రీ ఇచ్చారు. మెట్రో ప్రాజెక్టు ఆలస్యానికి, రుణాల నిలిపివేతకు రేవంత్ రెడ్డి పరిపాలనా అసమర్థతే కారణమని ఆయన విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మెట్రో మొదటి దశను విజయవంతంగా పూర్తి చేశామని, తాము సిద్ధం చేసిన ఫేజ్-2 రూట్ మ్యాప్‌లను మార్చడం వల్లే ప్రాజెక్ట్ గందరగోళంలో పడిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్, బీజేపీలు కలిసి కుట్ర చేస్తున్నాయంటూ రేవంత్ రెడ్డి కొత్త కథలు అల్లుతున్నారని విమర్శించారు.ఈ ముక్కోణపు రాజకీయ యుద్ధం మధ్య నలిగిపోతున్నది మాత్రం సగటు హైదరాబాద్ పౌరుడే. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, చాంద్రాయణగుట్ట, నాగోల్ కారిడార్లను అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 122 కిలోమీటర్ల భారీ విస్తరణ ఇప్పట్లో పట్టాలెక్కేలా కనిపించడం లేదు. ఎల్ అండ్ టీ నుంచి మొదటి దశ మెట్రో ఆస్తుల బదిలీ, రుణాల టేకోవర్ సవ్యంగా సాగితేనే రెండో దశకు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి నిధులు సమకూరుతాయి. ఇప్పుడు ఐఆర్ఎఫ్సీ లోన్ క్లియరెన్స్ పెండింగ్‌లో పడటం ప్రాజెక్టు టైమ్‌లైన్‌ను దెబ్బతీస్తుంది. టెక్నికల్ కారణాల కంటే ఇక్కడ ఇగోలు, రాజకీయ ప్రయోజనాలే ఎక్కువైపోయాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోతే మెట్రో వంటి మెగా ప్రాజెక్టులు ముందుకు పడవు.గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ట్రాఫిక్ కష్టాలు తీరాలన్నా, రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు రావాలన్నా మెట్రో ఫేజ్-2 అత్యంత కీలకం. దేశంలోని అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, వైజాగ్ వంటి నగరాలకు మెట్రో నిధులు వస్తున్నప్పుడు హైదరాబాద్‌కు ఎందుకు ఆలస్యం అవుతుందనే రాష్ట్ర ప్రభుత్వ వాదనలో కొంత నిజం ఉన్నప్పటికీ.. కేవలం ఢిల్లీపై నిందలు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కనబెట్టి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరూ కూర్చుని, కేంద్ర అధికారులతో మాట్లాడి ఈ రూ. 13,600 కోట్ల లోన్ క్లియరెన్స్‌ను సాధించడమే నగరానికి శ్రేయస్కరమని లేదంటే 'మెట్రో విస్తరణ' కేవలం కాగితాలకే పరిమితమై, గాల్లో దీపంలా మారే ప్రమాదం ఉందని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## రాష్ట్రంలో కూటమికి రెండేళ్లు.. దేశంలో ఎన్డీఏకు 12 ఏళ్ల నమ్మకం ..అభివృద్ధి సంక్షేమం

### నేడు మార్టేరు కూడలిలో విజయోత్సవ సభ

### శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పిలుపు



**పోడూరు, జూన్ 17(ప్రజాజ్యోతి) :** టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి, దేశంలో ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వానికి 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం పెనుమంట్ర మండలం మార్టేరు కూడలిలో విజయోత్సవ సభ ఏర్పాటు చేసినట్లు, ప్రతి ఒక్కరూ హాజరై సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కార్యాలయ ప్రతినిధి రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ మేరకు గురువారం సాయంత్రం 4 గంటలకు మాటేరు కోడలి కోడేరు రహదారి వద్ద ఏర్పాటు చేసిన రెండేళ్ల నమ్మకం-- అభివృద్ధి, సంక్షేమం పేరుతో ఏర్పాటు చేస్తున్న విజయోత్సవ సభలో నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ విధానం రైతులకు లాభదాయకం




**రామాపురం జూన్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం) శ్రీ వెంకట మోహన్ గారు, రీజియన్ కన్సల్టెంట్ శ్రీ చంద్రశేఖర్ గారు క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బండపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీ నాగరాజు గారి బయో రిసోర్స్ సెంటర్ (బీఆర్‌సీ)ను సందర్శించి వివిధ పంటల విత్తనాలకు చేపడుతున్న సీడ్ పెల్లెటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం చిట్లూరు గ్రామానికి చెందిన రైతు శ్రీ నరేంద్రరెడ్డి గారి క్షేత్రంలో అమలు చేస్తున్న హాఫ్ మూన్ మోడల్, డీఆర్‌పీఎం మరియు వర్షాధార పీఎండీఎస్ నమూనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ విధానం రైతులకు ఎంతో లాభదాయకమని తెలిపారు. వర్షాలు ప్రారంభం కాకముందే పెల్లెటైజేషన్ చేసిన విత్తనాలను విత్తడం ద్వారా తొలి వర్షాలను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని, మొలక శాతం పెరగడంతో పాటు పంటల ఎదుగుదల మెరుగుపడుతుందని వివరించారు. అలాగే డీఆర్‌పీఎం నమూనా ద్వారా కరవు పరిస్థితులను ఎదుర్కోవడంతో పాటు నేలలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. హాఫ్ మూన్ నిర్మాణాలు వర్షపు నీటిని క్షేత్రంలోనే నిల్వ చేసి పంటలకు అవసరమైన తేమను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడే తక్కువ వర్షపాతం పరిస్థితులను ఎదుర్కొనేందుకు పీఎండీఎస్, సీడ్ పెల్లెటైజేషన్, డీఆర్‌పీఎం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఏ శ్రీమతి యశోద ఎం.టి. మధుకర్, ఎం.టి.ఎల్. భూపాల్ రెడ్డి రైతులు,మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాలనీ తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రాయచోటి జూన్ 17 ప్రజా జ్యోతి** రాయచోటి మండలంలోని సిబ్యాల గ్రామ పరిధిలో, మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ కాలనీలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిబ్యాల గ్రామ సచివాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో కాళీ బిందెలతో పెద్ద ఎత్తున మహిళలు నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, వైఎస్సార్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు అనేక రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలు, చిన్నపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనీలో శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైతే 50 మీటర్ల దూరంలో వెళుతున్న రోళ్ళమడుగు నుండి కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి నిరంతర నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారంలో అధికారులు ఆలస్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ పి.ఆంజనేయులు, సహదేవ, అన్వర్, కార్యకర్తలు, కాలనీ మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ శాసన సభా పతి..రైతుల మీద కేసులు పెట్టి జైలుకు పంపుతారా?

డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ :** అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు అనంద్ అన్నారు. మర్పల్లి మండలం, తుమ్మలపల్లి గ్రామంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రోడ్డు పక్కన గ్రామంలో గుంతలు ప్రభుత్వం పూడ్చడం లేదు, ప్రజలు శ్రమదానం చేసి పూడ్చుకుంటామంటే కేసులు పెడతామంటుండ్రని అన్నారు. రైతులు పొలాలకు కంతతోవను సాఫ్ చేసుకుంటే వాళ్లను జైలుకు పంపిస్తాం అంటుండు.

# మందుల కొరతతో సతమతమవుతున్న నాగసముద్రం పీ.హెచ్.సి





**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** మండలంలోని నాగసముద్రం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ పరిశీలించా రు. అక్కడ వైద్యురాలు వీణారావును మందులు కొరత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానవ శరీరానికి అత్యంత అవసరమైన పోలిక్ యాసిడ్ (విటమిన్ బి 9) అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. పోలిక్ యాసిడ్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి డిఎన్ఏ మరియు ఆర్ఎన్ఏ తయారీకి. కణాల విభజనకు సాయపడుతుందని. ముఖ్యంగా గర్భధారణ రక్షణకు పుట్టుకతో వచ్చే లోపాలను అరికట్టడానికి రక్తహీనతను నివారించడానికి క్యాన్సర్ మరియు గుండె జబ్బులను పోగొట్టడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అతితక్కువ ఖర్చుతో కూడుకున్నటు వంటి అత్యవసరమైనటువంటివి ఈ మందు అందుబాటులో లేకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో పలు రకాల మందులు అందుబాటులో లేకపోవడం గమనించడం జరిగింది అన్నారు అలాగే ముగ్గురు స్టాఫ్ నర్స్ లు ఉండాల్సిన దగ్గర దగ్గర ఒక్కరే ఉండడం ప్రతిరోజు 100కు పైగా రోగులు వైద్య సేవలు కొరకు రావడం వల్ల వైద్య సేవలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. డి ఎం అండ్ హెచ్ ఓ, డి సి హెచ్ ఈ పరిస్థితిని దృష్టికి తీసుకెళ్తా మని ఆయన పేర్కొన్నారు.

# రెండేళ్ల నమ్మకం అభివృద్ది సంక్షేమం





**నంద్యాల:జూన్=17ద(ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూఖ్ నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూఖ్ కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించిన మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూఖ్ ఈ సందర్భంగా టెక్కే మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు సంక్షేమ పథకాలపై వివరాలు తెలుసుకున్న మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూఖ్ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడు తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి , ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరి ఎమ్మెల్యేలు శ్రీమతి గౌరు చరితారెడ్డి శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీ గిత్తా జయసూర్య శ్రీమతి భూమా అఖిలప్రియ జాయింట్ కలెక్టర్ శ్రీ సూరజ్ ధనుంజయ్‌గ, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాన్ పాల్గొన్నారు. అలాగే పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, వివిధ ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశఅభివృద్ధికి బాటగా ప్రధానమంత్రినరేంద్రమోడీ



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో దేశం గత 12 ఏళ్లుగా విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే మూడు బలమైన స్తంభాలపై ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ సుపరిపాలన విజయాలను ప్రజలకు తెలియజేయడానికి ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ప్రపంచ వేదికపై మరింత గౌరవాన్ని సంపాదించిందని అవినీతి రహిత పాలన, పారదర్శకత, వేగవంతమైన అభివృద్ధి ద్వారా దేశ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగిందని గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిందని పేర్కొనడం జరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, పోర్టులు వంటి అనేక రంగాల్లో విశేష అభివృద్ధి ని సాధించాం అలాగే ప్రజా సంక్షేమం విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం అనేక చారిత్రాత్మక పథకాలు అమలు చేసిందని ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఆయుష్మాన్ భారత్ , ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన , పీఎం కిసాన్ సమ్మాన్ నిధి,వంటి పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రత్యక్ష ప్రయోజనాలు అందుతున్నాయని తెలపడం జరిగిందని, "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే మంత్రంతో ముందుకు సాగుతున్న మోడీ ప్రభుత్వం రానున్న రోజుల్లో కూడా మరింత శక్తివంతమైన భారత నిర్మాణానికి కట్టుబడి ఉందని,చివరిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల సుపరిపాలన దేశ చరిత్రలో ఒక స్వర్ణయుగంగా నిలిచిపోతుందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం గారు,రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ పూడి తిరుపతిరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి సెవ్వనా ఉమామహేశ్వరి పూర్వ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు పూర్వ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చల్లా వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు ,యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర ,ఈ కార్యక్రమ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల గోవింద్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సురవరపు పద్మ జిల్లా కార్యదర్శి బైపల్లి రాజేశ్వరి ,జిల్లా యువమోర్చ అధ్యక్షుడు మదన్ జిల్లా యస్సి మోర్చా అధ్యక్షుడు అప్పలరాజు మోర్చాలా నాయకులు,జిల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :జూన్=17 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన శ్రీ తుపాకుల లక్ష్మీ నరసమ్మ మరియు ప్రసాదు దంపతుల ఆహ్వానం మేరకు బనగానపల్లె పట్టణంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న వారి కుమారుడు ప్రదీప్ కుమార్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## ఆదివాసి ప్రజల ప్రయాణాలపై ఎందుకీ వివక్ష

### సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వరులు



**కూనవరం జూన్ 17 ప్రజా జ్యోతి** గత నాలుగు రోజులుగా నిబంధన నిబంధనలకు విరుద్ధంగా పడవ నడుపుతున్నారని కారణంతో అధికారులు పడవని నిలుపుదల చేయటం జరిగింది పడవ వేలంపాట మొదలై గుత్తేదారునికి అవకాశం కల్పించి రెండు నెలలు దాటిన తర్వాత అధికారులకు ప్రయాణికుల భద్రతపై దృష్టి సారించడం అభినందనీయం కానీ ఈ ప్రాంత ఆదివాసి ప్రజలు సామాన్య ప్రజానీకులు పడవ నిలుపుదల చేయటం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పడవని నిలుపుదల చేసిన అధికారులు ప్రయాణికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తగ్గిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇట్టి విషయాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు నివారణ ఇచ్చే గుత్తేదారుడు అన్ని సౌకర్యాలు కల్పించే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా పడవ తిప్పాలని లేనిపక్షంలో స్థానిక ఎంపీడీవో ఆఫీసు సచివాలయాన్ని ప్రయాణికులతో ముట్టడిస్తామని ఇకనైనా ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి ప్రత్యాయమ్మ ఏర్పాట్లు చేయాలని కూనవరం సిపిఎం పట్టణ కార్యదర్శి కొండఈశ్వరులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు తాలూరి శ్రీనివాసరావు గడ్డిపాటి షణ్ముఖరావు తెల్లగాని నాగరాజు నోముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి చేరికల ప్రచారంపై వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆలూరి కోటేశ్వరరావు తీవ్ర ఖండన



**కూనవరం జూన్ 17 ప్రజా జ్యోతి** నిన్న జరిగినటువంటి కూనవరం మండలంలో కర గూడెం పంచాయతీలో పొట్లవాయిగూడెం టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పొట్ల వాయు గూడెం గ్రామం నుండి వైసిపి పార్టీ నుంచి టిడిపిలోకి 15 కుటుంబాలు చేరాయి అన్నమాట అవాస్తవం వెళ్ళింది బిజెపి పార్టీ నుంచి కూనవరం మండలం బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు గా పని చేసిన మడకం లక్ష్మీనారాయణ తనతోపాటు తన కుటుంబాలను టిడిపిలో జాయిన్ అయ్యారు గతంలోనే కరక గూడెం మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు గతంలోనే టిడిపి పార్టీలో జాయిన్ అయ్యారు ఒక వ్యక్తికి ఎన్నిసార్లు కండవ కప్పుతారు బిజెపి నుంచి టిడిపిలోకి వచ్చిన కుటుంబాలను దీనిని వక్రీకరించి వైసీపీ నుంచి వైసిపి నుంచి వచ్చినట్టు ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటు దీనిని కూనవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఆలూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు కూనవరం మండలంలో నిన్న జరిగినటువంటి చేర్పుల విషయంలో వైయస్సార్సీపీ కుటుంబం నుంచి ఇంతవరకు ఎటువంటి వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ వీడి ఎల్లలేదని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, ఆవుల మరియదాసు, బిసి మాజీ డైరెక్టర్లు. అరవ వెంకట రామారావు, దీకొండ గంగాధర్ , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, అరవ దివాకర్ , డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడు, నోముల కొండలరావు, వైసిపి నాయకులు కుడియం మోహన్, చామంతుల వెంకన్న, ఐతం రాజు శ్రీను, చిలకం లక్ష్మణ్ పాల్గొన్నారు

## ఘనంగా దండు వేదాంత్ పుట్టిన రోజు వేడుకలు




**కోవెలకుంట్ల:జూన్=17 ప్రజాజ్యోతి** కోవెల కుంట్ల మండలంలోని కంపమల్ల గ్రామంలో దండు అనుష వెంకటేశ్వర్లు కుమారుడు దండు వేదాంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం పుట్టినరోజు వేడుకలను అంగ రంగ వైభవంగా ఏర్పాట్లు చేయడం జరిగి నది ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు మధురమైన ఈరోజు, మరుపు రానిది ఈరోజు, మైమరిపించిన ఈరోజు, మాలో ఆశలు చిగురించిన రోజు, మా ఇంట మహారాజు పుట్టినరోజు, మా అందరిలో ఆనందం నింపిన రోజు మా ముద్దుల బాబు పుట్టినరోజు. ఈరోజు ముదవ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పిలవగానే మా బాబును ఆశీర్వదించడానికి వచ్చిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ఈ సందర్భంగా నానమ్మలు మాట్లాడుతూ మా మనవ డు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనసారా కోరుకుంటున్నా ను. పుట్టినరోజుకు వచ్చిన బందు జనశీ బాబును ఆశీర్వదించినవారికి అందరికి తల్లిదండ్రులు నానమ్మలు కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో అందరికి అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల కర్ణయ్య సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గోన్నారు

## పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె:జూన్=17 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి,రామ్మోహన్ రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,గోపవరం గోపాల్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి తదితరులుపాల్గోన్నారు

## నూతన వదూవరులనుఆశీర్వదించిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి




**బనగానపల్లె (అవుకు) ప్రజాజ్యోతి :జూన్=17** నంద్యాల జిల్లా అవుకు గ్రామానికి చెందిన శ్రీ కొండూరు వెంకట సుబ్బయ్యలి గారి ఆహ్వానం మేరకు ఈ రోజు (17-06-2026) బనగానపల్లెలోని జి.యం.ఆర్. ఫంక్షన్ హాల్లి నందు జరుగుతున్న ఆయన కుమార్తె సింధూజ – అరవింద్లి ల వివాహానికి హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లి మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులులి గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిలి వైఎస్ఆర్సిపి నాయకులు గౌ. శ్రీ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

## బిజినెస్

### హైదరాబాద్‌లో అమెజాన్ మరో గోదాం

**ముంబై :** ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ దేశవ్యాప్తంగా మరో 100 ప్రత్యేక అర్బన్




ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను ప్రారంభించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌ల్లో ఈ గిడ్డంగ్‌లను ఆరంభించినట్టు ప్రకటించింది. మెట్రో నగరాల్లో డెలివరీని మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ సెంటర్లను నెలకొల్పినట్టు, అలాగే క్విక్ కామర్స్ సేవలను మరో 100 నగరాలకు విస్తరించనున్నట్టు తెలిపింది. దుస్తులు, ఎలక్ట్రానిక్స్, ఆభరణాలు, ఫర్నిచర్, సరుకులే కాకుండా, పర్సనల్ కేర్, ఫ్యాషన్, బ్యూటీ ప్రొడక్ట్స్‌లపై ప్రత్యేక రాయితీతో విక్రయిస్తున్నది. ఈ నెల 23న ప్రారంభంకానున్న ప్రైమ్ డే ఆఫర్లు నాలుగు రోజులపాటు జరుగనున్నది.

### 2026 కవాసకి నింజా 500 లాంచ్: ధర ఎంతంటే?



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ కవాసకి భారత మార్కెట్‌లో కొత్త '2026 నింజా 500' బైక్ లాంచ్ చేసింది. దీని ధర మునుపటి మోడల్ కంటే రూ.1000 ఎక్కువ. దీంతో ఈ బైక్ ఎక్స్‌షోరూమ్ ధర రూ.5.76 లక్షలు. కొత్త నింజా 500లో పెద్దగా యాంత్రిక మార్పులు చేయలేదు. అయితే 2026 మోడల్‌ను ఈ20 ఇంధన ప్రమాణాలకు అనుగుణంగా అప్‌డేట్ చేశారు. దీంతో భవిష్యత్ ఇంధన విధానాలకు అనుగుణంగా ఈ బైక్ సిద్ధంగా ఉంది. అలాగే కవాసాకి ప్రత్యేకమైన లైమ్ గ్రీన్ కలర్ స్కీమ్‌లో ఈ బైక్ అందుబాటులోకి వచ్చింది. ఈ బైక్‌ను 2024లో విడుదల చేసిన నింజా 400కు వారసుడిగా కంపెనీ పరిచయం చేసింది. ఇందులో 451 సీసీ లిక్విడ్ కూల్డ్ ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను అందించారు. ఈ ఇంజిన్ 44.38 బీహెచ్‌పీ పవర్, 42.6 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో పాటు అసిస్ట్ అండ్ స్లిప్పర్ క్లచ్ కూడా ఇందులో ఉంది. దీంతో రైడింగ్ అనుభవం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. సస్పెన్షన్ వ్యవస్థలో ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్క్స్, వెనుక భాగంలో మోనోషాక్ సస్పెన్షన్‌ను కొనసాగించారు. బ్రేకింగ్ కోసం ముందు 310 మిమీ డిస్క్, వెనుక 220 మిమీ డిస్క్ బ్రేక్‌లను అందించారు. ఇవి మెరుగైన నియంత్రణ, భద్రతను అందిస్తాయి. డిజైన్ విషయానికి వస్తే, నింజా సిరీస్‌కు ప్రత్యేకమైన స్పోర్టీ లుక్ పొందుతుంది. ట్విన్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, షార్ప్ ఫెయిరింగ్ లైన్స్, ఆకర్షణీయమైన ఫ్రంట్ డిజైన్ బైక్‌కు ప్రీమియం లుక్‌ను ఇస్తాయి. అలాగే ఫుల్ ఎల్సీడీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో పాటు స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ సదుపాయం కూడా ఉంది. ఈ బైక్‌లో 785 మిమీ సీటు ఎత్తు, 14 లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్, 171 కిలోల కర్బ్ వెయిట్ వంటి అంశాలు కొనసాగుతున్నాయి. మొత్తం మీద 2026 కవాసాకి నింజా 500లో పెద్ద మార్పులు లేకపోయినా, ఈ20 అనుకూలతతో పాటు కొత్త రంగు ఎంపికలను జోడించడం ద్వారా కంపెనీ ఈ మోడల్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చింది.

# సూచీల పరుగులు

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాల పరంపర కొనసాగుతున్నది. వరుసగా నాలుగో రోజు బుధవారం కూడా సూచీలు ఒక్క శాతం వరకు బలపడ్డాయి. క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, అమెరికా-ఇరాన్ దేశాల మధ్య శాంతిచర్చలు కొలిక్కి రావడంతో సూచీలు పరుగులు పెట్టాయి. ఇంట్రాడేలో 400 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 347.14 పాయింట్లు లాభపడి 77,155.62 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.55 పాయింట్లు ఎగబాకి 24,085.70 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 80 డాలర్ల దిగువకు పడిపోవడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపర్లలో సెంటిమెంట్‌ను మెరుగుపరిచిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

ట్రెంట్ షేరు 7 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌ఏఎల్, బీఈఎల్, హిందాల్కో, ఎటర్నల్, ఎస్బీఐలైఫ్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, నెస్లె, టెక్ మహీంద్రా, ఎయిర్‌టెల్, టీసీఎస్, సన్‌ఫార్మా, బజాజ్ ఆటో, టైటాన్, ఎస్బీఐ, కోల్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ, విప్రో, ఇండిగో షేర్లు లాభాల్లో ముగిశాయి.

కానీ, మారుతి, డాక్టర్ రెడ్డీస్, కొటక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఓఎన్‌జీసీ, సిప్లా, టీఎంపీవీ కంపెనీల షేర్లు పతనం చెందాయి.

రంగాలవారీగా క్యాపిటల్ గూడ్స్ సూచీ 2.76 శాతం బలపడగా, ఇండస్ట్రీయల్స్ 1.83 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 1.80 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.39 శాతం, పవర్ 1.19 శాతం, మెటల్ 1.15 శాతం చొప్పున బలపడ్డాయి.



22.78 లక్షల కోట్లకు మదుపర్ల సంపద

బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ విలువ మరోసారి 5 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించింది. గత నాలుగు రోజుల్లో మదుపర్ల సంపద రూ.22.78 లక్షల కోట్లు పెరిగి ఈ కీలక మైలురాయిని అధిగమించడానికి దోహదం చేసింది. వరుసగా నాలుగు రోజులుగా సూచీలు కదంతొక్కడంతో మదుపర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. క్రూడాయిల్ ధరలు దిగిరావడం, అమెరికా-ఇరాన్ దేశాల మధ్య శాంతిచర్చలు కొలిక్కి రావడంతో గత నాలుగు రోజుల్లో బీఎస్ఈ సెన్సెక్స్ 3,323.07 పాయింట్లు లేదా 4.50 శాతం, నిఫ్టీ 924 పాయింట్లు 3.98 శాతం ఎగబాకింది. దీంతో గత నాలుగు సెషన్లలో మదుపర్ల సంపద రూ.22.78 లక్షల కోట్లు పెరిగి రూ.4,75,12,374.27 కోట్ల(5.03 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.

## అదానీ చేతుల్లోనే పవర్

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో థర్మల్ పవర్ టెండర్లన్నీ అదానీ గ్రూప్‌నకే**

**ఇక 25 ఏండ్లపాటు రూ.13.27 లక్షల కోట్ల ఆదాయం**

**న్యూఢిల్లీ :** దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని బొగ్గు ఆధారిత విద్యుత్తు కొనుగోలు కాంట్రాక్టులన్నీ గౌతమ్ అదానీయే హస్తగతం చేసుకున్నారు. దశాబ్దకాలం తర్వాత 2024లో కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక థర్మల్ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లను పునరుద్ధరించింది. అయితే ఇందులో అదానీ గ్రూప్ ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. 2024 మార్చి-2026 జనవరి మధ్య 12 దీర్ఘకాలిక బొగ్గు ఆధారిత విద్యుత్తు కొనుగోలు కాంట్రాక్టులకు బిడ్లను ఆహ్వానించారు. వీటిలో 8 కాంట్రాక్టులు బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఉన్నాయి. అవన్నీ కూడా ఏదో ఓ రకంగా అదానీ గ్రూప్‌నకే దక్కడం గమనార్హం. దీంతో రాబోయే 25 ఏండ్లలో రూ.13.27 లక్షల కోట్లకుపైగా ఆదాయం కంపెనీకి పక్కా అయిపోయింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లోని బీజేపీ సర్కారీ పెద్దలు అదానీ గ్రూప్‌నకు అనుకూలంగా నిబంధనల్ని మార్చారా? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గతంలో 'రిపోర్టర్స్ కలెక్టివ్' సైతం ఇదే నివేదించింది. అయితే తాము పారదర్శకంగా ఈ బిడ్లను దక్కించుకున్నామని అదానీ గ్రూప్ చెప్తున్నది.



**మహారాష్ట్రలో..**

మహారాష్ట్ర ప్రభుత్వం అటు బొగ్గు ఆధారిత విద్యుత్తును, ఇటు సౌర విద్యుత్తును ఒకే సంస్థ నుంచి కొనుగోలు చేసేలా టెండర్‌ను జారీ చేసింది. అలాగే తప్పనిసరైన రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ముందస్తు అనుమతినీ తీసుకోకుండా నిబంధనల్ని ఉల్లంఘించారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థల అవసరాలను పరిగణనలోకి తీసుకొనే సదరు కమిషన్ టెండర్స్‌ను ఆమోదిస్తుంది. అలాగే బిడ్డింగ్‌లో పాల్గొన్న పలు కంపెనీలూ ప్రభుత్వ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇలా మిగతా రాష్ట్రాల్లోనూ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తుండటం గమనార్హం.

## రెండో వన్డేలో అఫ్ఘాన్ చిత్తు..

# సిరీస్ భారత్ సొంతం

లక్నో వేదికగా అఫ్ఘానిస్తాన్‌తో జరిగిన రెండో వన్డేలో 170 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో మరో మ్యాచ్ మిగిలుండగానే మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో టీమిండియా సొంతం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 403 పరుగుల టార్గెట్‌ను చేధించలేక అఫ్ఘాన్ చతికల పడింది. పర్యాటక జట్టు లక్ష్య చేధనలో భారత బౌలర్ల ధాటికి 44.3 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌటైంది. అఫ్ఘానిస్తాన్ బ్యాటర్లలో రెహమత్ షా(79) టాప్ స్కోరర్‌గా నిలవగా.. గుర్బాజ్(41), అటల్(42) పర్వాలేదన్పించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్ తలా మూడు వికెట్లు సాధించారు. వీరిద్దరితో పాటు అరంగేట్ర ప్రిన్స్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోరు సాధించి టీమిండియా ఆలౌట్ అయింది. శుబ్‌మన్ గిల్ (154), ఇషాన్ కిషన్ (125) సెంచరీలతో కదం తొక్కారు. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడో వన్డే జూన్ 20న చెన్నై వేదికగా జరగనుంది.




### శుబ్‌మన్ సరికొత్త చరిత్ర.. తొలి భారత క్రికెటర్‌గా



టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్-2026లో దుమ్ములేపిన గిల్.. ఇప్పుడు అదే జోరును అఫ్ఘానిస్తాన్ సిరీస్‌లో కనబరుస్తున్నాడు. లక్నో వేదికగా అఫ్ఘాన్‌తో రెండో వన్డేలో గిల్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. కేవలం 77 బంతుల్లోనే తన 9వ వన్డే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 110 బంతులు ఎదుర్కొన్న గిల్.. 22 ఫోర్లు, 2 సిక్స్‌లతో 154 పరుగులు చేశాడు. ఈ అద్భుత శతకంతో వన్డే క్రికెట్‌లో 3000 పరుగుల మైలురాయిని దాటాడు. తద్వారా వన్డేల్లో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన భారత ఆటగాడిగా గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ ఫీట్‌ను గిల్ కేవలం 62 ఇన్నింగ్స్‌లలో అందుకున్నాడు. గతంలో ఈ రికార్డు శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్(72 ఇన్నింగ్స్‌లు) పేరిట సంయుక్తంగా ఉండేది. తాజా నాక్‌తో వారిద్దరిని శుబ్‌మన్ అధిగమించాడు. బంతులు పరంగా ఈ ఫీట్ సాధించిన జాబితాలో మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్(2995) అగ్రస్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో గిల్(3016) ఉన్నాడు. అదేవిధంగా వన్డేల్లో ఫాస్టెస్ట్ 150 చేసిన మూడో ప్లేయర్‌గా వీరేంద్ర సెహ్వాగ్‌ను గిల్ అధిగమించాడు. సెహ్వాగ్ 2011లో వెస్టిండీస్‌పై 112 బంతుల్లో ఈ ఫీట్ సాధించగా.. అఫ్ఘాన్‌తో మ్యాచ్‌లో గిల్ కేవలం 108 బంతుల్లో ఈ ఘనతను అందుకున్నాడు. ఈ జాబితాలో ఇషాన్ కిషన్(103) అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోర్ చేసి ఆలౌటైంది.

## స్పోర్ట్స్

### భారత్ అదుర్స్.. నెదర్లాండ్స్‌పై భారీ విజయం




**లీడ్స్ :** మహిళల టీ20 ప్రపంచకప్ తొలి పోరులో దాయాది పాకిస్థాన్ భరతం పట్టిన భారత్ మలి మ్యాచ్‌లో చిన్న జట్టు నెదర్లాండ్స్‌ను ?తచిత్తుగా ఓడించింది. బుధవారం ఏకపక్షంగా సాగిన లీగ్ పోరులో95 పరుగుల తేడాతో డచ్‌పై భారీ విజయం సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన(47 బంతుల్లో 74), షెఫాలీ వర్మ (55) అర్ధసెంచరీలతో తొలుత భారత్ 20 ఓవర్లలో 209/5 స్కోరు చేసింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. మంధాన, షెఫాలీ తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించగా, రీచాఘోష్(8 బంతుల్లో 20 నాటౌట్) ధనాధన్ ఆటతీరుతో భారత్ 200 మార్క్ అందుకుంది. లక్ష్యఛేదనలో తెలుగు స్పిన్నర్ శ్రీచరణి(4/19) ధాటికి డచ్ టీమ్ 17.3 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. చరణికి తోడు షెఫాలీ(3/20), నందినిశర్మ(2/22) దెబ్బకు నెదర్లాండ్స్ కెప్టెన్ డీ లీడె(28), హీథర్ సీజర్స్(21) మినహా అందరూ స్వల్ప స్కోర్లకు పెవిలియన్ చేరారు. మంధానకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.



# లంకా దహనం సీత చేస్తే..

అలియాభట్, శార్వరి వాఘ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫిమేల్ ఓరియెంటెడ్ స్పైథ్రిల్లర్ 'ఆల్ఫా' సినిమా ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుంది. ఇందులో అలియాభట్ గూఢచారి పాత్రలో కనిపించనుంది. దేశానికి వ్యతిరేకంగా 'ఆల్ఫా' పేరుతో ప్రతినాయకుడు నడిపే మిషన్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా అలియాభట్ బృందం చేసిన సాహసాలు ఏమిటన్నదే ఈ సినిమా ఇతివృత్తం. హై ఇంటెన్సిటీ యాక్షన్‌తో ట్రైలర్ ఆద్యంతం థ్రిల్‌ని పంచింది. బాబీడియోల్ క్రూరుడైన విలన్ పాత్రలో కనిపించాడు. 'సీత లంకాదహనం చేస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నారా' అంటూ అలియాభట్ చెప్పిన డైలాగ్ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆదిత్యచోప్రా నిర్మాణంలో శివ్ రవాలీ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మరో మార్క్ దాటేసిన 'పెద్ది'

రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' సినిమా మరో ఘనత సాధించింది. ఇప్పటికే ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం.. ఇప్పుడు కలెక్షన్లలో రూ.400 కోట్ల మార్క్ ని అందుకుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. పోస్టర్‌ని సోషల్ మీడియాలోనూ పంచుకున్నారు. విలేజీ స్పోర్ట్స్ డ్రామాగా తీసిన 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్.. క్రికెటర్, రెజ్లర్, పారా రన్నర్‌గా కనిపించాడు. విడుదలకు ముందు చాలానే హైప్ ఏర్పడింది గానీ టాక్ మాత్రం తేడా కొట్టేసింది. సినిమా చూసిన చాలామంది రామ్ చరణ్ యాక్టింగ్ బాగుందని మెచ్చుకున్నారు కానీ కథ పరంగా లోటుపాట్లు ఎత్తిచూపారు. మరీ ముఖ్యంగా జాన్వీ కపూర్ చేసిన అచ్చియమ్మ పాత్రని చూపించిన విధానంపై విపరీతమైన విమర్శలు వచ్చాయి. దీంతో అనుకున్నంత వసూళ్లు రాలేదనేది వాస్తవం. జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన సీన్స్ తీసేశారు. దర్శకుడు బుచ్చిబాబు కూడా సారీ చెప్పాడు. ఇలా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ వచ్చిన 'పెద్ది' సినిమా ఎట్టకేలకు రూ.400 కోట్ల కలెక్షన్ల మార్క్‌ని అయితే దాటేసింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రంగా ఇది ఘనత సాధించింది. మరి రూ.500 కోట్లు వస్తాయా అంటే సందేహమే. ఎందుకంటే థియేటర్లలో ఈ చిత్రం హవా దాదాపుగా తగ్గిపోయింది. మరో రెండు వారాలు ఆగితే ఓటీటీలోకి కూడా వచ్చేస్తుంది. అదే టైంలో స్కూల్స్ కూడా తెరిచేశారు కాబట్టి ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు వచ్చే అవకాశం పెద్దగా లేదని చెప్పొచ్చు.

# 'మైసా'లో నక్సలైట్‌గా?

అగ్ర కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో రష్మిక ఫెరోషియస్ లుక్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో ఆమె గోండు తెగకు చెందిన గిరిజన మహిళ పాత్రను పోషిస్తున్నది. కెరీర్‌లో తొలిసారి ఫుల్‌లెంగ్త్ యాక్షన్ రోల్‌చేస్తుండటంతో ఈ సినిమా విషయంలో రష్మిక మందన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆమె నక్సలైట్ పాత్రలో కనిపించనుందని తెలిసింది. వ్యవస్థపై ధిక్కార స్వరం వినిపించే ధీరోదాత్తురాలైన గిరిజన మహిళగా ఆమె పాత్ర అత్యంత శక్తివంతంగా సాగుతుందని చెబుతున్నారు. అయితే ఆమె పాత్ర తాలూకు అసలైన వివరాలు తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. పాన్ ఇండియా రిలీజ్ కానుంది.





# సేవ్ ది టైగర్స్' సీజన్ 3 ప్రీమియర్ సక్సెస్

సోమవారం సాయంత్రం హైదరాబాద్ ఏఎమ్‌బీ సినిమాస్‌లో 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' గ్రాండ్ ప్రీమియర్ వేశారు. దీనికి అద్భుతమైన స్పందన లభించింది. పలువురు సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కాగా వారితో పాటు అతిథులు, నటీనటులు, సాంకేతిక బృందం.. ఇలా అందరూ కలిసి సీజన్3ని ఎంజాయ్ చేశారు. సేవ్ ది టైగర్స్ 3 స్పెషల్ సెలబ్రిటీ ప్రీమియర్ వేడుకలో హీరో సందీప్ కిషన్, కామాక్షి భాస్కర్ల, రాగ్ మయూర్, బిగ్ బాస్ తెలుగు 5 విజేత వీజే సన్నీ, కళ్యాణ్ పడాలా (బిగ్ బాస్ సీజన్ 9 విజేత), చైతన్య రావు, వెంకటేష్ కాకుమాను, కార్తిక్ రత్నం, ఆదిత్య మండల, శ్రీనాథ్ మాగంటి, జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్, నిరుపమ్, కిరీటి దామరాజు, మానస్ తదితరుల పాల్గొన్నారు. సేవ్ ది టైగర్స్ సీజన్ 3.. ఈ శుక్రవారం నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,